# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 19 | సోమవారం 20-01-2025 | పేజీలు : 12 | వెల-6


## దావోస్ బయలుదేరిన మంత్రి నారా లోకేశ్!

**యువతకు ఉద్యోగాలు, భారీ పెట్టుబడులే లక్ష్యం**

**దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్న మంత్రి లోకేశ్**



రాష్ట్రంలో యువతకు ఉద్యోగాల కల్పన, భారీ పెట్టుబడుల సాధనే లక్ష్యంగా పెట్టుబడులు, ఉపాధికల్పన టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్, రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదివారం రాత్రి ముంబయి నుంచి దావోస్ పయనమయ్యారు. ఈనెల 20నుంచి 24వరకు దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరుకానున్నారు. జ్యూరిచ్ కాలమానం ప్రకారం 20-1-25 ఉదయం 6.10గంటలకు స్విట్జర్లాండ్ లోని జ్యూరిచ్ లో ల్యాండ్ అవుతారు. ఉదయం 10గంటలకు జ్యూరిచ్ లోని హెూటల్ హిల్టన్ లో స్విట్జర్లాండ్ లోని భారత రాయబారి మ ృదుల్ కుమార్ తో భేటీ అవుతారు. 10.20 నుంచి 11గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి పరిశ్రమ పెద్దలతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 11.00గంటలకు స్టోన్ క్రాఫ్ట్ గ్రూపు గ్లోబల్ అడ్వయిజర్ ఫణి శ్రీపాద, సంస్థ ప్రతినిధులతో సమావేశమవుతారు. 11.40గంటలకు ముఖ్యమంత్రితో కలిసి తెలుగు డయాస్పోరా ఆధ్వర్యాన నిర్వహించే మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30గంటలకు జ్యూరిచ్ నుంచి దావోస్ బయలుదేరి వెళతారు. రాత్రి 7.15గంటలకు దావోస్ ప్లీనరీ హాల్ లాబీలో


-మిగతా2లో


# రేషన్ పంపిణీలో ఇష్టారాజ్యం!



- డీలర్లు, ఎండీయూ వాహన డ్రైవర్లదే పెత్తనం
- పోర్టబిలిటీ ద్వారానే 60 నుంచి 80 శాతం బియ్యం పంపిణీ
- ఆ ప్రాంతాలకే అందుబాటులో వాహనాలు
- డిపో, కార్డుదారుల మ్యాపింగ్‌కు మంగళం
- ఎండీయూ వాహనాల్లోనే అక్రమ రవాణ
- నిర్వీర్యమైన చెకింగ్ ఇన్‌స్పెక్టర్ల వ్యవస్థ

**విశాఖపట్నం బ్యూరో పల్లె వెలుగు**


2లో




నిరుపేదలకు రేషన్ పంపిణీలో డీలర్లు, ఎండీయూ వాహనాల డ్రైవర్ల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. నిబంధనలను తమకు అనుకూలంగా మలచుకుని, బియ్యాన్ని వెంట నే విక్రయించే ప్రాంతాలకు ముందుగా సరఫ రా చేసి, ఆ తరువాత మిగిలిన వారికి అం దిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా ఎండీయూ వాహనాల్లోనే అక్ర మంగా బియ్యం రవాణా చేస్తున్నారనే ఆరోపణ లున్నాయి.రేషన్ డిపో నంబరు 0386153: కార్డులు 437. శుక్రవారం సాయంత్రం వరకు బియ్యం తీసుకున్న కార్డుదారులు 303 మంది. వారిలో డిపో చుట్టుపక్కల ఉన్నవారు 11 మంది మాత్రమే. పోర్టబిలిటీ కింద బియ్యం తీసుకున్నవారు 292 మంది.రేషన్ డిపో నంబరు 0386 262. కార్డుల సంఖ్య 832. శుక్రవారం సాయంత్రం వరకు బియ్యం తీసుకున్న కార్డుదారుల సంఖ్య 794. వీరిలో డిపో చుట్టుపక్కల ఉన్నవారు 179. పోర్టబి లిటీ కింద బియ్యం తీసుకున్నవారు 615 మంది .రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు, ఎండీ యూ ఆపరేటర్లు కుమ్మక్కవుతున్నారనే ఆరోప ణలు వినిపిస్తున్నాయి. బియ్యానికి బదులుగా డబ్బులు తీసుకునే వారిని ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలకు వాహనాలను పంపి వేలిముద్రలు తీసుకుంటున్నారు. వన్ నేషన్.. వన్ రేషన్ విధానాన్ని ఆసరాగా చేసుకుని అక్రమాలకు పాల్పడుతున్నారు.


## ఎక్కడ ఏ విపత్తు జరిగినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్: సీఎం చంద్రబాబు



- కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిరావి వేడుకలు
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో కలిసి హాజరైన సీఎం చంద్రబాబు
- ఎన్ఐడీఎం భవనాలకు ప్రారంభోత్సవం


2లో


# టీ5 మిశ్రమాన్ని ఆపండి!





వివరాలు 2లో


**అమరావతి ఛీఫ్ బ్యూరో పల్లె వెలుగు**

- డయాఫ్రమ్‌వాల్ కాంక్రీట్‌పై సీడబ్ల్యూసీ మళ్లీ వెనకడుగు
- జల శక్తి కార్యదర్శి దేబర్షిముఖర్జీ సందేహంతో పనుల్లో హంసపాదు
- రాష్ట్ర జలవనరుల అధికారుల విస్మయం
- దావోస్‌లో కేంద్రమంత్రి పాటిల్‌తో దీనిపై చర్చించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- పనులు ఆగకుండా చూసేలా గట్టి యత్నం
- నేడు సీడబ్ల్యూసీ, సీఎసఎంఆర్ఎస్ చర్చలు
- తుది నిర్ణయం వెల్లడిస్తామన్న సీడబ్ల్యూసీ

# ₹450 కోట్లతో కొత్త ఐటీ పార్క్




2లో


**హైదరాబాద్ బ్యూరో పల్లె వెలుగు**

- రూ.450 కోట్లతో హైదరాబాద్‌లో నిర్మాణానికి అంగీకారం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో సింగపూర్ కంపెనీ క్యాపిటల్ ల్యాండ్ ప్రకట
- ఈ సంస్థకు హైదరాబాద్‌లో ఇప్పటికే 3 యూనిట్లు
- ముగిసిన సీఎం సింగపూర్ పర్యటన
- రాష్ట్రానికి రూ.3,950 కోట్ల పెట్టుబడులు
- నేడు స్విట్జర్లాండ్‌లోని దావోసకు రేవంత్ బృందం
- ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సుకు హాజరు
- దావోసలో పెట్టుబడులపై భారత్ భారీ ఆశలు
- సదస్సుకు ఐదుగురు కేంద్ర మంత్రులు, ముగ్గురు సీఎంలు, 100కు పైగా సీఈవోలు
- సింగపూర్ బోటులో.. మూసీ తలపులో..

“ సింగపూర్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం అక్కడి నదిలో బోటులో ప్రయాణించారు. హైదరాబాద్‌లో మూసీ నది సుందరీకరణ ప్రయత్నాల్లో ఉన్న సీఎం.. సింగపూర్ సిటీ స్టేట్ రివర్ పునరుజ్జీవానికి అక్కడి ప్రభుత్వం చేపట్టిన చర్యలను పరిశీలించారు. నదిలో పడవలో ప్రయాణిస్తూ.. అక్కడి అధికారులు అవలంబించిన విధానాలను తెలుసుకున్నారు. కొత్త ఐకానిక్ భవనాలు, కార్యాలయాలు, నివాసాలను అభివృద్ధి చేసే ప్రయత్నంలో చారిత్రక కట్టడాలను సంరక్షిస్తూ, నీటి నిర్వహణలో గొప్ప పురోగతి సాధించడం చరిత్రాత్మకమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ వీడియోను సీఎం తన ‘ఎక్స్’ ఖాతాలో పోస్టు చేశారు. ”

## కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం...

### పరుగులు పెట్టిన భక్తులు!

- అత్యంత ప్రతిషా'త్మకంగా కొనసాగుతున్న మహా కుంభమేళా
- గంగానది తీరం వెంట టెంట్ సిటీలో ప్రమాదం
- సిలిండర్లు పేలడంతో దగ్ధమైన గుడారాలు




2లో


ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక అయిన మహా కుంభమేళాలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో గంగానది తీరం వెంట

# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా గో బ్యాక్: సిపిఎం



**కొత్తపల్లి: జనవరి 19పల్లె వెలుగు** పార్లమెంట్ సాక్షిగా బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను పార్లమెంట్ నుండి బర్తారఫ్ చేయాలని సిపియం నాయకులు కొత్తపల్లి మండలకార్యదర్శి ఎన్.స్వాములు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకులు పాతకోట భాస్కర్ ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ దళిత నాయకులు గూడెం బల నాగన్న డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తపల్లి మండలంలో గాంధీ విగ్రహం ముందుఅమిత్ షా ను బర్తారఫ్ చేసి అరెస్ట్ చేయాలని, అమిత్ షా విజయవాడ రాకను నిరసిస్తూ అమిత్ షా గో బ్యాక్ అంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంకు సంబంధించిన చర్చ జరుగుతున్న క్రమంలో పార్లమెంట్లో అంబేద్కర్ ను అమిత్ షా విమర్శిస్తూ అన్నిసార్లు అంబేద్కర్ పేరు ను స్మరించే బదులు దేవుని పేరు స్మరిస్తే ఏడుసార్లు స్వర్గానికి వెళ్లి రావచ్చు అని చెప్పడం తగదన్నారు. అంబేద్కర్ పేరును చెప్ప డానికి కూడా సహించలేని స్థితిలో బిజెపి ప్రభుత్వం ఉన్నదని ఘాటుగా విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత పట్ల అమిత్ షాకు, బిజెపికి ఉండే వైఖరి స్పష్టమవుతోందన్నారు. ఇంత జరుగుతున్నా నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం అనేది అమిత్ షాను వెనక వేసుకుని రావడం దుర్మాంగ్గమైన చర్య అని వారు విమర్శించారు. పార్లమెంటు సాక్షిగానే మత విద్వేషాలు స ృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, దేశ సమగ్రతకు సమైఖ్యతకు ఆటంకం కలిగించే విధానాన్ని ముందుకు తెస్తున్నారన్నారు. దేశ విదేశాల సమస్యలపై స్పందించే ప్రధాని మోడీ విధాన నిర?యాలు జరిగే పార్లమెంటులో విక ృత చేష్టలు జరిగితే స్పందించరా అని మండిపడ్డారు. ప్రధానమంత్రి తక్షణమే స్పందించి హెూం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని, ఆయన పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాతకోట వెంకటరమణ అంకన్న మార్తపు ప్రభుదాస్ మోకేశ్వరుడు శ్రీను తదితరులుపాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుండి వెంటనే తొలగించాలి -, సిపిఎం.





**బేతంచెర్ల జనవరి 19పల్లె వెలుగు** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ లో చర్చలు జరిగే సందరరేలో, అంబేద్కర్ ను,అగౌరవ పరిచే విధంగా, కేంద్ర హెూమ్ శాఖా మంత్రి అమిత్ షా మాట్లాడారు. అందుకొరకై అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి వెంటనే తొలగించాలని,బేతంచెర్ల పట్టణంలోని పాత బస్ స్టాండ్ దగ్గర నిరసనగా, రాస్తా రోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆదివారం నాడు సిపిఎం పార్టీ నాయకులు వై.వెంక టేశ్వర్లు, వై.ఎల్లయ్య, మధు.శేఖర్ సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణలకు చెప్పాలని,చట్ట ప్రకారం అమిత్ షాపై కఠిన చర్యలు.చేపట్టి, శిక్షించాలాని వారు డిమాండ్ చేశారు.ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ కు వస్తున్న అమిత్ షా పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నివారు కోరారు కోరారు.ఈ కార్యక్రమంలో రాజ బాబు, రహం తుల్లా,స్వామి నాయుడు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.,

# యురేకా సైన్స్ ఎక్స్పో లో పాల్గొనండి



**పల్లె వెలుగు జనవరి 19** డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జె వి వి జిల్లా ప్రధాన కార్యదర్శి బి .మాణిక్యం శెట్టి అధ్యక్షతన యురేకా సైన్స్ ఎక్స్పో 2025 గోడపత్రికలను యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి మరియు జేవివి నాయకులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జె వి వి జిల్లా ప్రధాన కార్యదర్శి బి .మాణిక్యం శెట్టి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి సైన్స్ ప్రయోగాల వినూత్న పోటీలు 2025 ను విజయవంతం చేయవలసినదిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులను, సైన్స్ ఉపాధ్యాయులను కోరారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం-సుస్థిర అభివ ృద్ధి, మూఢనమ్మకాలు-శాస్త్రీయ ద ృక్పథం అనే మూడు అంశాల మీద లోకాస్ట్ నోకాస్ట్ తో మూడు నుండి ఐదు నిమిషాల నిడివి తో సైన్స్ ప్రయోగాలు వీడియో తీసి గూగుల్ ఫామ్ లింక్ ద్వారా పంపవలసి ఉంటుంది. దీనికి 8,9,10 తరగతి చదివే అన్ని యాజమాన్యాల విద్యార్థులు అర్హులే.ఒకరైన లేదా ముగ్గురు విద్యార్థులు కలిసి ప్రయోగంలో పాల్గొనవచ్చు. ప్రతి వీడియోకు 50రూపాయలు ప్రవేశరుసుము గూగుల్ ఫామ్ లింకు ద్వారా పంపవలసి ఉంటుంది. వీడియోలు పంపవలసిన ఆఖరి తేదీ 15-2-2025. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, త ృతీయ బహుమతులు విజేతలకు అందించబడునని, పాల్గొనే ప్రతి విద్యార్థికి ఇ సర్టిఫికెట్స్ ఇవ్వబడును. వివరాలకు మండల, జిల్లా జన విజ్ఞాన వేదిక నాయకులను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు లతీఫ్, రామమూర్తి, యుటిఎఫ్ జిల్లా నాయకులు బివై .సుబ్బారాయుడు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపు :కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 19, పల్లె వెలుగు** జిల్లాలోని అంగన్వాడి పిల్లల నమోదుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రములలో నమోదు కాబడిన 0 - 6 సంవత్సరముల పిల్లలకు కొత్త ఆధార్ కార్డు నమోదు చేయుటకు ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనవరి 21 నుండి జనవరి .24 వరకు మరియు జనవరి 27 నుండి జనవరి 30 వరకు అంగన్వాడి కేంద్రములలో 0- 6 సంవత్సరముల పిల్లల కొరకు క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని మొత్తం 90 ఆధార్ కేంద్రాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసి జిల్లాలోని ఆధార్ కార్డు లేని పిల్లలు ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రములలో షెడ్యూల్ ప్రకారం ఆధార్ క్యాంపులు నిర్వహించాలన్నారు. అంగన్వాడి వర్కర్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపిఓలు అంగన్వాడి కేంద్రములోని పిల్లల తల్లితండ్రులకు తెలియజేసి అవసరమైన ధ ృవ పత్రాలతో ప్రత్యేక ఆధార్ క్యాంపులో కొత్త ఆధార్ కార్డులకు నమోదు చేసుకోనేలా ప్రోత్సహించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ఆధార్ కార్డులు లేని పిల్లలందరికీ నూరు శాతం కొత్త ఆధార్ కార్డుల నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ మండలాల్లో ఆచంట -2, ఆకివీడు- 4, అత్తిలి-3, భీమవరం-6, యలమంచిలి-4, గణపవరం-5, ఇరగవరం-3, కాళ్ళ-4, మొగల్తూరు-4, నరసాపురం-3, పాలకొల్లు-3, పాలకోడేరు-3, పెనుగొండ-3, పెనుమంట్ర-3 పోడూరు-4, తాడేపల్లిగూడెం-3, తణుకు-6, ఉండి-3, వీరవాసరం-4 ఆధార్ కేంద్రాలను, అర్బన్ మండలాల్లో భీమవరం-4, నరసాపురం-4, పాలకొల్లు-3, తాడేపల్లిగూడెం-3, తణుకు-6 ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## రైతు సేవా సంఘం కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆత్మకూరు జనవరి 19 పల్లె వెలుగు** ఆత్మకూరు పట్టణంలోని రైతుసేవాసంఘంకార్యాలయంలో సి.వి.ఆర్ న్యూస్ క్యాలెండర్ ను రైతు సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మొమి న్ మునీర్ భాష, క ృషి పండ్లతోటల సంఘం అధ్యక్షులు హాజీ బైరాపురం మహబూబ్ బాషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ సంఘం సీనియర్ నాయకులు టైగర్ బాబు, రైతు సంఘం నాయకులు చిన్న లింగమూర్తి, బైరాపురం అక్బరుద్దీను,మారుసగారి ముర్తుజా, ఉ మ్మర్ అలీ గారి నిజాముద్దీన్, రాజమద్ గారి రహం, పోల్బురి షరీఫ్, తలముడిపి గౌస్, మంగలిసుబ్బరాయుడు, వస్తాద్ గారి మాలిక్ తదితరులుపాల్గొన్నారు.

## దివ్యాంగుల దీర్ఘకాలిక జబ్బులకు మందుల పంపిణీ

**-దివ్యాంగుల సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం :డాక్టర్ రవి కృష్ణ**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 19 . పల్లె వెలుగు** :నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో,సంఘం కార్యాలయంలో ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఇరవై మంది దివ్యాంగులకు నెలవారి అవసరమైన 15 వేల రూపాయల విలువచేసే మందులను నంద్యాల ఐఎంఏ వైద్యుల సహకారంతో పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు భార్గవర్ధన రెడ్డి, తారకేశ్వర రెడ్డి, పెసల అశోక్, పాండురంగారావు అతిథులుగా పాల్గొని దివ్యాంగులకు మందులను అందజేశారు. ఈ సందరరేగా డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ దివ్యాంగులకు దీరెకాలిక జబ్బులకు ప్రతినెల అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తామని, భవిష్యత్తులో ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తామన్నారు. వైద్యులు మాట్లాడుతూ దివ్యాంగుల సేవా కార్యక్రమాలకు తమ సహకారం కొనసాగిస్తామన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులను నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం శాలువా, జ్ఞాపికల తో సత్కరించి అభినందించింది.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యక్రమాల సమన్వయకర్త ఎం.పీ.వి.రమణయ్య, కార్యాలయ కార్యదర్శి మధు, దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అమిత్ షా గో బ్యాక్

**-కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్త్ రఫ్ చేయాలి-సిపిఐ**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 19 . పల్లె వెలుగు** హెూం శాఖ మంత్రి అమిత్ షా. పార్లమెంట్ సమావేశాలలో భారత రాజ్యాంగ నేత బిఆర్ అంబేద్కర్ ని అవమానించే విధంగా మాట్లాడినందుకు క్షమాపణలు చెప్పాలని నిసిగ్గుగా రాష్ట్రంలో పర్యటించడం రాష్ట్ర ప్రజలను అవమాన పరచడమే నని హెూం మంత్రి. అమిత్ షా రాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఐ నంద్యాల సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డి శ్రీనివాసులు. అధ్యక్షతన సంజీవ్ నగర్ గేట్ వద్ద నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందరరేగా పై నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో కార్పెట్ సంస్థలైన అంబానీ ఆదానిలకు ఊడి గం చేస్తూ భారత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని ప్రయత్నాలు చేయడం దుర్మార్గమే చర్యని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నేత అంబేద్కర్ గారిని అవమానపరిచే విధంగా మాట్లాడడం జరిగిందని తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని, బిజెపి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని,మరోసారి ఇలాంటి ఘటనలు, మాటలు మాట్లాడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పై నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఆర్. సామేలు. సిపిఐ గోస్పాడు మండల సహాయ కార్యదర్శి ఎస్ జిలాని భాష. సిపిఐ సలీం నగర్ శాఖ కార్యదర్శి. భూముని శ్రీనివాసులు. శాఖ సహాయ కార్యదర్శి. కొమ్ము. సుబ్బరాయుడు. సిపిఐ నాయకులు. ఆదాం.స్టాలిన్. జమాలు. కరీమ్. సలీం. రసూల్.రాముడు. తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో తొలిసారి బ్లేడ్ బ్యాటరీ టెక్నాలజీ



**నంద్యాల రూరల్, జనవరి 19 . పల్లె వెలుగు** : ఈ-బస్సులను ప్రవేశపెట్టిన ఒలెక్ట్రా సంస్థ.. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025లో ఆవిష్కరణ.. బ్లేడ్ బ్యాటరీల్లో పొగ, మంటలు వచ్చే అవకాశం ఉండదు.. ఒకసారి చార్జ్ చేస్తే బస్సు 400 కి.మీ వెళ్తుంది.. -ఒలెక్ట్రా చైర్మన్ కేవీ ప్రదీప్

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి





**భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 19, పల్లె వెలుగు**
36వ జాతీయ భద్రత మాసోత్సవం సందర్బంగా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ వినియోగం తప్పనిసరి అని పశ్చిమ గోదావరిజిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయ రవాణా తనిఖీ అధికారులు అన్నారు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం లో భాగంగా ఆదివారం భీమవరంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని రవాణా శాఖ అధికారులు చేపట్టారు . ఈ కార్యక్రమంలో భీమవరం రవాణా కార్యాలయానికి చెందిన పలువురు రవాణా తనిఖీ అధికారులు పాల్గొని వాహనదారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. నాలుగు చక్రాల వాహన డ్రైవరు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని వాహనాలకు ఇన్సూరెన్స్ పొల్యూషన్ రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని కూడా వారు సూచించారు. వాహనాలు నడిపే సమయాలలో సెలోఫోన్ మాట్లాడి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండా లని వారు సూచించారు.

మరియు హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారితో వారి అనుభవాన్ని కూడా అందరికీ తెలియ జేశారు. మరియు %జవీఎ% రూల్ 104 ప్రకారం వాహనం ముందు మరియు వెనుక భాగాల్లో రేడియం స్టిక్కర్స్ లేని వాహానాలకు అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణా తనిఖీ అధికారులు కే. ప్రసాద్, ఎం రవికుమార్, ఎన్ ఎల్ ఎస్ లక్ష్మి, ఏ ఎస్ పి తేజ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అమిత్ షా గో బ్యాక్ అంటూ విజయవాడ లో ధర్నా






**విజయవాడ. జనవరి 19 . పల్లె వెలుగు** :రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గో బ్యాక్ అంటూ విజయవాడ ధర్నా చౌక్ లో 8 వామపక్ష పార్టీలు నల్ల జెండాలతో నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ నిరసన దీక్షలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు. నంద్యాల సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. నంద్యాల సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్. డోన్ సిపిఐ పట్టణ కార్యదర్శి మోటా రాముడు. ఆళ్లగడ్డ సిపిఐ పట్టణ కార్యదర్శి కె భాస్కర్. బనగానపల్లె సిపిఐ పట్టణ కార్యదర్శి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



# ఈనెల 20 నుంచి 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిభిరాలు..





### పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 19: పల్లె వెలుగు**
జిల్లా వ్యాప్తంగా ఈనెల 20వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహించే పశు ఆరోగ్య శిభిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ పశుసంవర్ధకశాఖ ఆద్వర్యంలో నిర్వహించే పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుతవం పశుపోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ తగినన్ని నిధులు కేటాయిస్తూ వారి ఆర్ధికాభివ ృద్ధికి తోడ్పాటునిస్తుందన్నారు. ఈ క్రమంలో పశువుల ఆరోగ్యానికి ఉత్పాధకను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశు పోషణ ఖర్చు తగ్గించడానికి అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణకు జిల్లాలో గల 27 మండలాల్లో మండలానికి రెండు టీములు చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క టీములో ఒక పశు వైద్యుడు, ఒక పారా వెటరినరీ సిబ్బంది, పశువైద్య సహాయకులు ఇంకా గోపాలామిత్రులు వుంటారన్నారు. ఈ సందరరేగా పశు సంవర్ధక శాఖ ఇన్ చార్జి జెడి డా. టి. గోవిందరాజు మాట్లాడుతూ ఈ పశు ఆరోగ్య శిభిరాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించడం, అదేవిదంగా లేగదూడలకు, పాడి పశువులకు కూడా నట్టల నివారణ మందులు త్రాగించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా అనారోగ్యంగా వున్న పశువులకు చికిత్స చేస్తాము, గరకోశ వ్యాధులకు, ఎదకురాని పశువులకు, తిరగపొర్లు పశు వులకు పరీక్ష చేసి చికిత్స అందజేస్తున్నామన్నారు. దీంతో పాటుగా 14 మండలాల్లో లేగదూడల అందాల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పాడి రైతులను ఉత్సాహపరిచేందుకు, లేగదూడల పెంపకం పట్ల అవగాహన కలిగించేదుకు ఈ లేగదూడల అందాలప్రదర్శనని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ అందాలప్రదర్శనకు విచ్చేసిన అన్ని లేగదూడలకు ఖనిజమిశ్రమ లవణాలుగల పేకట్లను ఎదుగుదలకు పనికొచ్చే మందులను ఇవ్వడమే కాకుండా, అందాలప్రదర్శనలో గెలిచిన లేగదూడల రైతులకు బహుమతులు అందజేస్తున్నామన్నారు. ఈ క్యాంపుల గురించి రైతుల్లో అవగాహన కలిగించడానికి పోస్టర్లు, కరపత్రాలు ఏర్పాటు చేయడమైనదన్నారు. కాబట్టి జిల్లాలో గల రైతు సోదరులందరు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఉపయోగించుకోవాలని కోరారు.





## ఆంధ్రప్రదేశ్ ఖజానా జిల్లా శాఖ కార్యవర్గ ఎన్నిక

**నంద్యాల ప్రతినిధి. జనవరి 19 . పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ ఖజానా మరియు లెక్కల సర్వీసెస్ అసోసియేషన్ నంద్యాల జిల్లా శాఖ కార్యవర్గ ఎన్నికలు జిల్లా ఖజానా కార్యాలయం నంద్యాల నందు ఆదివారం జరిగినవి. ఎన్నికల అధికారిగా ప్రభు దాస్ , కడప జిల్లా శాఖ, కె వి సురేష్ సహాయ ఎన్నికల అధికారిగా మరియు కె వి అనిల్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కింది విధంగా తెలపడం అయినది. జిల్లా అధ్యక్షులుగా హెచ్.చంద్ర శేఖర్ సీనియర్ అకౌంటెంట్, జిల్లా కార్యదర్శిగా వై.శ్రీనివాస రాజు సీనియర్ అకౌంటెంట్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా కె .తేజ బాబు, సీనియర్ అకౌంటెంట్, వైస్ ప్రెసిడెంట్ గా ఈ సుమలత , సి . భాస్కర్ రెడ్డి , శ్రీ దినేష్ కుమార్, ట్రెజరర్ గా సీ హెచ్ శ్రీనివాసులు ఎ . టీ.ఒ., ఆర్గనైజింగ్ సెక్రటరీగా సి హెచ్ రాజేశ్వర రావు సీనియర్ అకౌంటెంట్, జాయింట్ గా సెక్రటరీగా ప్రవీణ్ కుమార్ ,వై సుభాషిణి , మరియు బి .మురళీ క ృష?డు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.






## .కలెక్టరేట్ లో ఘనంగా యోగివేమన జయంతి..

### వేమన శతకం.. సామాజిక వికాసం.. వేమన శతకంలోని పద్యాలను వినిపించి అబ్బురపరిచిన కలెక్టర్, జెసి..అధికారులు యోగివేమనకు నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెసి పి. ధాత్రిరెడ్డి..

**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి,19: పల్లె వెలుగు** తేట తెలుగు పదాలతో సామాన్యులకు సైతం అర్ధమయ్యే రీతిలో శతకాల ద్వారా సమాజాన్ని జాగ ృతం చేసిన ప్రజాకవి యోగివేమన అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు.

ఆదివారం స్ధానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగివేమన జయంతి వేడుకలు సందర్బంగా యోగివేమన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, పాల్గొన్నడిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, పశుసంవర్ధక శాఖ ఇన్ చార్జి జెడి గోవిందరాజులు, జిజిహెచ్ సూపరింటెండెంట్ ఎంఎం రాజు, సెట్ వెల్ సిఇఓ ప్రభాకరరావు, బి.సి. కార్పోరేషన్ ఇడి ఎన్. పుష్పలత, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, ఐసిడిఎస్ పిడి శారద, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, పర్యాటక శాఖ మేనేజరు పట్టాభి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వేమన పద్యాల సందేశాలను నేటి యువతతోపాటు భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ క ృషిచేయాలన్నారు. వేమన శతకంలో ఒకో పద్యానికి ఒకో ప్రత్యేకత ఉందన్నారు. వాటిలో కొన్నింటినైనా నేర్చుకుంటే అవి మన వికాసానికి తోడ్పడుతుందన్నారు. ప్రతి పద్యంలో మనజీవితాల్లో దాగున్న సత్యాలు కనిపిస్తాయన్నారు. ఆయోగి చెప్పిన బాటలో నడిస్తే జీవితంలో వడి దుడుకులు లేకుండా ప్రయాణించి అనుకున్న పనులు సుళువుగా సాధించి సమాజంలో ఉన్నత స్ధానికి చేరుకోవచ్చన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వేమన శతకంలోని "ఎలుకతోలు తెచ్చి ఏడాది ఉతికినా నలుపు నపుపేగానీ తెలుపురాదు.. కొయ్యబొమ్మతెచ్చి కొట్టినా పలుకునా విశ్వధాబిరామ వినురమేమ" పద్యాన్ని స్వయంగా చెబుతూ ఎలుకతోలు అదే పనిగా సంవత్సరంపాటు ఉతికినా తెల్లబడదు, అదే విధంగా కొయ్యబొమ్మను కొట్టినా మాట్లాడదు అంటూ దాని తాత్పర్యాన్ని కూడా వివరించి అందరినీ అబ్బురపరిచారు. అదే విధంగా జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి కూడా వేమన శతకం లోని "అనుగానిచోట నదికులమనరాదు కొంచెముండుటెల్ల కొదువుగాదు..కొండ అద్దమందు కొంచమైయుండదా



విశ్వధాభిరామ వినురమేమ" పద్యాన్ని వినిపించి మనకు తగని ప్రదేశంలో మనల్ని మనం గొ ప్పవారమని చెప్పుకోవడం ఎంతమాత్రం మంచిదికాదని వాటిని ప్రదర్శించకపోయినంత మాత్రాన మన ఔనత్యానికి ఎలాంటి భంగం లేదని ఆపద్యం తాత్పర్యాన్ని వివరించారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విశ్వధాబిరామ వినురవేమ అనే మాట వినని తెలుగువాడు ఉండదన్నారు. బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అధికారులు వేమన శతకంలోని పద్యాలను వాటి తాత్పర్యాలను వివరించగా కలెక్టర్ ఎంతో ఆసక్తితో ఆలకించారు



# రాయలసీమ విముక్తి ఉద్యమానికి ఆజ్యం పోయద్దు






**-రాయలసీమ వనరుల వినియోగానికి సహకరించండి**

**-ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి**

నంద్యాల ప్రతినిధి. జనవరి 19 . పల్లె వెలుగు ):పోలవరం ప్రాజెక్టు, అమరావతి, విశాఖ ఉక్కు లకు కేంద్రం నుంచి ప్రత్యేక నిధులను మరియు విశాఖ రైల్వే జోన్ ను సాధించడంలో క్రియాశీలకంగా వ్యవహరించి సఫలీక ృతులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదే చిత్తశుద్ధితో వెనుకబడిన ప్రాంతాల అభివ ృద్ధికి కేంద్రం నుంచి రావలసిన నిధులను, ప్రాజెక్టులను సాధించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం నంద్యాల పట్టణంలో వివేకానంద ఆడిటోరియంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో " తుంగభద్ర, క ృష్ణా? జలాల సంరక్షణ - అభివ ృద్ధి అంశంపై ప్రతినిధుల సమావేశం జరిగింది. సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడారు ప్రతి ఏటా క ృష్ణా?, తుంగభద్ర నదుల నుంచి కొన్ని వందల టియంసిల నీళ్ళు శ్రీశైలం దాటి దిగువకు పోతున్నాయని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారనీ, ఇదే సందర్భంలో క ృష్ణా? నది ఎండిపోయిందనీ, నదిలో నీళ్ళు లేవని చెబుతూ గోదావరి నుంచి బనకచర్లకు నీటిని మళ్ళిస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమని ఆయన ఎద్దేవా చేసారు.హక్కుగా వున్న నీటిని రాయలసీమ ఏనాడు పూర్తిగా వాడుకోలేదనీ అందుకు కారణం దశాబ్దాల కింద మొదలు పెట్టిన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కాకపోవడం, ప్రాజెక్టుల కింద వున్న ప్రధాన కాలువల అసంపూర? నిర్మాణాలు, పంట కాలువల మరమ్మత్తులు నోచుకోకపోవడమేనని ఆయన విమర్శించారు.తుంగభద్ర, క ృష్ణా? జలాల సద్వినియోగానికి కార్యాచరణ చేపట్టకుండా, పోలవరం ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి అని, గోదావరి నుండి బనకచర్ల కు నీళ్ళు తెచ్చి ప్రతి ఒక్క ఎకరాకు నీరు అందిస్తామని చెప్పడం రాయలసీమ ప్రజలను మభ్యపరచడమేనని స్పష్టం చేశారు. ఇదే సందర్భంలో రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న వెనుకబడిన జిల్లాల ప్రత్యేక ప్యాకేజీ సాధించకుండా, కడప ఉక్కు, క ృష్ణా? నది యాజమాన్య బోర్డు కార్యాలయం, రాష్ట్ర విభజన చట్టంలోని జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయాలను రాయలసీమలో ఏర్పాటు చెయ్యకుండా, రాయలసీమలో ఉన్న విద్యుత్తు నియంత్రణ కార్యాలయం, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు తదితర కార్యాలయాలను అమరావతికి తరలించాలనే ప్రయత్నం రాయలసీమ ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని విమర్శించారు.ఇప్పటికైనా పాలకులు రాయలసీమ సమగ్రాభివ ృద్ధికై చేపట్టవలసిన కార్యాచరణను ప్రకటించాలనీ, ప్రజల హ ృదయ స్పందన అయిన సిద్దేశ్వరం అలుగు నిర్మాణం, గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల నిర్మాణాలను తక్షణమే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.రాయలసీమలోని వనరుల వినియోగానికి కార్యాచరణ చేపట్టకపోతే ప్రజలలో అంతర్లీనంగా వున్న "రాయలసీమ విముక్తి ఉద్యమానికి" పాలకులే ఆజ్యం పోసిన వారవుతారని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో సామాజిక రాయలసీమ పార్టీ నాయకులు డాక్టర్ నాగన్న, కెడిసిసి డైరెక్టర్ బెక్కం రామసుబ్బారెడ్డి, మహమ్మద్ పర్వేజ్, ఏరువ రామచంద్రారెడ్డి, సౌదాగర్ ఖాసీం మియా, మాజీ సర్పంచులు రామగోపాల్ రెడ్డి, వుశేని, జూపల్లె గోపాల్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, రవికుమార్,పట్నం రాముడు, గాయకుడు గౌడ్, జనార్ధన్ రెడ్డి, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ నాయకులు ఆకుమల్ల రహీం, లాయర్ క ృష్ణా?రెడ్డి మరియు వివిధ మండలాల నుంచి రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

# నంద్యాల కలెక్టరేట్లో ప్రజా వినతుల స్వీకరణ

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల ప్రతినిధి. జనవరి 19 . పల్లె వెలుగు ఈ నెల 20వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 20వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సమాజాన్ని చైతన్యపరిచిన యోగివేమన గొప్ప దార్శనికులు, సంఘ సంస్కర్త

**జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**



కర్నూలు, పల్లె వెలుగు ..తెలుగు సమాజాన్ని చైతన్య పరిచిన యోగి వేమన గొప్ప సంఘ సంస్కర్త, దార్శనికులని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు.. ఆదివారం యోగివేమన జయంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ యోగివేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో, అత్యంత సులభంగా తేలికైన పదజాలంతో రచించిన వేమన పద్యాలు అన్ని తరాల ప్రజలు అంగీకరించడం ఆయన రచనల గొప్పతనం అన్నారు. యోగివేమన ప్రజాకవి అని, పామరులు , పండితులను అలరించిన ఆయన కవిత్వం ఎంతో గొప్పదన్నారు. సమాజంలో ఉన్న దురాచారాలపై ఆనాడే తన పద్యాలతో సమాజంలో చైతన్యం రగిలించారన్నారు..వారి రచనల్లో మానవత్వంతో కూడా మిళితమై ఉందని, అలాంటి గొప్ప కవి గురించి స్మరించుకోవడం శుభ పరిణామం అని అన్నారు. ఆయన పద్యాలతో జీవిత సత్యాలను ప్రజలకు తెలియజేశారని, తెలుగు భాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని తెలిపారు. సమాజ పరిస్థితులకు అద్దం పట్టేలా వేమన పద్య రచనలు సాగాయని, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోడానికి వేమన పద్యాలు ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు..కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడి చిరంజీవి, ఇంచార్జ్ సిపిఓ భారతి, ఇంచార్జ్ సెట్కూరు సీఈవో దీప్తి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..





# కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను వెంటనే భర్త రఫ్ చేయాలి







**- అమిత్ షా పర్యటన వ్యతిరేకిస్తూ వామపక్షాల నిరసన**

నంద్యాల ప్రతినిధి. జనవరి 19 . పల్లె వెలుగు ):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానపరిచేలా అగౌరవపరిచేలా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఎం. సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో పద్మావతి నగర్ ఆర్చ్ దగ్గర నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సీనియర్ నాయకులు తోట మద్దులు,ఏ రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు నరసింహ, సి పి (ఎం ఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శంకర్, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పట్టణ నాయకులు చౌడప్ప, రాంబాబు, పట్టణ కమిటీ సభ్యులు గోపాల్ ప్రజా సంఘాల నాయకులు సుబ్బరాయుడు లతోపాటు పార్టీ కార్యకర్తలు 40 మందికి పైగా పాల్గొనడం జరిగింది.సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు శంకర్, సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు, ఏ రాజశేఖర్ లు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని రాజ్యసభలో అవమానకరంగా అగౌరవ పరిచే విధంగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పదేపదే అంబేద్కర్ అని మాట్లాడడం కన్నా దేవుడిని స్మరిస్తే స్వర్గానికి వెళ్తారని చెప్పడం సరైనది కాదని, అమిత్ షా ని తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని, బిజెపి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆర్ఎస్ఎస్ చెప్పినట్లుగా బిజెపి మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగం లేకుండా చేసి ప్రవేశపెట్టాలని చూడటం లో భాగంగా బిజెపి మంత్రులు,ఎంపీలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని గత 11 సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాయడమే కాకుండా రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారని అన్నారు. పదేపదే అంబేద్కర్ ని స్మరిస్తున్నారంటే దేశంలోని దళితులకు అణగారిన వర్గాలకు న్యాయం చేయడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందని, అటువంటి అంబేద్కర్ని స్మరించకుండా ఉండలేరని బిజెపి, ఆర్ఎస్ఎస్ కి మింగుడు పడడం లేదని, ఎక్కడ చూసినా దళితుల పైన, ముస్లింల పైన దాడులు కర్కశంగా చేస్తున్న వారిపైన కఠిన చర్యలు తీసుకో కుండా రాజ్యాంగం లోని హక్కులను కాపాడాలని పోరాడుతున్న వారి పైన అక్రమంగా కేసులు బనాయించి హింసిస్తున్నారని అన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు డిన్నర్ చేయుటకు వస్తున్న అమిత్ షా పర్యటనను వామపక్షాలుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, అంబేద్కర్ గురించి మాట్లాడిన అమిత్ షా ను ఆహ్వానించడం అంటే రాజ్యాంగం గురించి, రాజ్యాంగ నిర్మాత గురించి మాట్లాడిన మాటలకు టిడిపి, జనసేన పార్టీలు ప్రజలకు ఏ సంకేతాన్ని ఇస్తున్నాయో ప్రజలకు తెలపాలని అన్నారు. రాబోయే కాలంలో ఇలాంటి ఘటనలు, మాటలు మాట్లాడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్

**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**

నంద్యాల ప్రతినిధి. జనవరి 19 పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు.అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వ ృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.







# గోదాములు బహుళ అసౌకర్యం..!





## రైతులకు శాపంగా మారిన దుస్థితి

**పాములపాడుజనవరి 19 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో బహుళ ప్రయోజన సౌకర్యలుగా గోదాములు , మండలంలో 10 గోదాము లు ఏర్పాటు. పీఏసీఎస్లకు గోదాములు. ఉన్నప్పటికీ, 500, 600ల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో అదనంగా గోడౌన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే గత ప్రభుత్వం అనాలోచిత నిర?యం వల్ల కాంట్రాక్టర్లకే మేలు జరిగిందని, రైతులకు ఒరిగిందేమీ లేదనే వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కోట్లాది రూపాయల వ్యయంతో అనువుకాని చోట నిబంధనలకు విరుద్ధంగా గోదాములు. నిర్మించడం వల్ల ఏం ప్రయోజనమని మండలవాసులు ప్రశ్నిస్తున్నారు. మండలంలో కొన్ని చోట్ల రహదారులు లేని ప్రదేశాలలో వాటిని నిర్మించడంపై రైతులు పెదవి విరుస్తున్నారు. గ్రామాలలో రహదారులు లేని చోట్ల ఏర్పాటు చేయడం జరిగింది. పీఏసీఎస్లకు అందుబాటులో ఉండేలా గోదాములు నిర్మించడం వల్ల రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఎరువులు, విత్తనాలు తదితర వాటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. అదేవిధంగా వాతావరణ ప్రతికూల పరిస్థితులు, మార్కెటింగ్ అనుకూలంగా లేని సమయంలో వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకునేలా గోదాముల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అయితే క్షేత్రస్థాయిలో ఆ దిశగా పనులు చేపటలేదు. ప్రతి పీఏసీఎస్కు ఏడు నుంచి పది కిలోమీటర్ల దూరంలోనే ఈ గోదాములను నిర్మిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ఎరువులను తదితర వాటిని రవాణా చేసేందుకు వీలు లేని చోట.. రహదారులు లేని ప్రాంతాల్లో వాటి నిర్మాణం చేపడుతున్నారు. అయితే ఈ గోదాముకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం పూర్తి స్థాయిలో లేదు. భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కొన్ని గ్రామాలలో సరైన రహదారి ఉన్న వాటికి సరైన సౌకర్యలు లేవు.

**అలా వదిలేశారు...**

పంట ఉత్పత్తులు నిల్వ చేసుకోవడానికి నిర్మించిన మల్టీ పర్పస్ గోడౌన్లు అన్నదాతలకు అక్కరకు రాకుండాపోయాయి. పూర్తి అయిన గోదాములను అన్నదాతలకు అందుబాటులోకి తేవడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో అవి ఇప్పుడు పిచ్చిమొక్కలకు ఆవాసాలుగా మారి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ఇక వివిధ దశల్లో నిర్మాణాలు పెండింగ్లో ఉన్న వాటి పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. ఇప్పటికే లక్షల రూపాయల ప్రజాదనం వాటిపై వెచ్చించినప్పటికీ నిర్మాణాల విషయసంలో తగు జాగ్రత్తలు

**పంట నిల్వ ఎలా**

గత ప్రభుత్వ పాపం... రైతులకు శాపం...! ప్రైవేటు వ్యక్తుల చేతిలో మార్కెట్ యార్డు గోదాములు అక్కరకు రాని బహుళ ప్రయోజన గోడౌన్లు ఆర్బోరేల పరిధిలో గోదాములంటూ గతంలో హడావుడి అయినకాడికి పంటను అమ్ముకుని నష్టపోతున్న రైతులు బహుశ ప్రయోజన సౌకర్యాల కోసం గోదాముల నిర్మాణాన్ని గత ప్రభుత్వం చేపట్టింది. వీటిలో చాలా వరకు నిర్మాణాలను అసంపూర్తిగానే వదిలేసింది. అరకొరగా పూర్తయిన వాటిని కూడా రైతులకు అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వం వెనకడుగు వహించిన ప్రభుత్వం , రైతులకు శాపంగా మారిన దుస్థితి నెలకొంది. ప్రక ృతి వసతుల సమయంలో చేతికొచ్చిన పైరును అమ్ముకో వాల్సిన దీనస్థితిని గతంలో రైతులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం దానిని చక్కదిద్దే. పనిలో కూటమి పాలకులు ఉన్నప్పటికీ ఐదేళ్ల ఆలసత్వం రైతులపై ప్రభావం ఇప్పటికీ అన్నదాతలపై పడుతూనే ఉంది.

# రేపు నగరపాలకలో ప్రజా అర్జీల స్వీకరణ

**కర్నూలు పల్లె వెలుగు .** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే తమ ద ృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# కేంద్రమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలి.

**ఉదయ్ కిరణ్.**

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకులు.**



**నందికొట్కూరు జనవరి 19( పల్లె వెలుగు** నిమ్న వర్గాల జాతుల్లో ఐక్యతను జీరి?ంచుకోలేని బిజెపి పార్టీ మరియు కేంద్ర మంత్రి అమిత్ షా, దేశ ప్రజల్లో ఆరాధ్యుడుగా నిలిచిపోయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఉన్న ఆదరణ జీరి?ంచుకోలేకపోయారని పార్లమెంట్ సాక్షిగా తన మనువాద ఆలోచన అజెండా పెట్టారని తక్షణమే కేంద్రమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉదయ్ కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏపీలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా విజయవాడ పర్యటన వ్యతిరేకిస్తూ వామపక్షాలు ఇచ్చిన పిలుపులో భాగంగా నందికొట్కూరు పట్టణంలో వాల్మీకి నగర్ పగిడాల రోడ్డులో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమంలో వారు బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగం పట్ల వ్యవహరిస్తున్న తీరు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల కేంద్ర మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు సరి కాదంటూ వారు మండిపడ్డారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు స్వేఛ్ఛ సమానత్వం కల్పించిన మహెూన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. దేశ ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని వారి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ డిప్రెషన్ పార్టీ నాయకురాలు ఎస్ బి బి, రామక ృష?, షేక్షావలి, ఎస్ మహబూబ్ బాషా, ఈ భాస్కర్ గౌడ్, నరసింహులు గౌడ్, సుధాకర్, ఆటో యూనియన్ నాయకులు మద్దిలేటి, శేఖర్, వి రాజు, ఎస్ మక్బుల్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# మాలలు ఎందుకు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని అంటే-మాల మహానాడు

**పాములపాడు జనవరి 19 పల్లె వెలుగు** మండల కేంద్రమైన పాములపాడులో మాలలు ఎందుకు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారంటే అని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, నందికొట్కూరు నియోజవర్గ నాయకులు ఎం.జాన్ బాబు లు వివరాలు వెల్లడించారు. ఈ సందఠరేగా మాల మహా నాడు రాయలసీమ అధ్యక్షుడు-కె.అంకన్న మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రాతినిధ్య అసలు ఉద్దేశానికి మరియు ఉమ్మడి కేంద్ర జాబితా యొక్క ఆలోచనలకు వర్గీకరణ అన్నది వ్యతిరేకం అన్నారు. కావున, వర్గీకరణను మాలలు వ్యతికిస్తున్నారు. వర్గీకరణ అన్నది అశాస్త్రీయం, అహేతుకం మరియు అసంబద్ధం. బలమైన "లక్ష్యాలు" సాధించేందుకు వర్గీకరణ అన్నది అడ్డుగోడలాంటిది, గొడ్డలిపెట్టులాంటిదన్నారు.

ముందు రాజ్యాంగ అసలు ఉద్దేశాలు, లక్ష్యాలు, ధ్యేయాలు మరియు ఆశయాలు నెరవేర్చుకున్న తరువాత.. అప్పటికీ అంతరాలు, అసమానతలు, వెనుకబాటుతనం, తగినంత ప్రాతినిధ్యంలేకుంటే.. అప్పుడు ""కొసరు"" ఉద్దేశాల, లక్ష్యాల గురించి ఆలోచించాలి. అంతేతప్పా, ""అసలు"" ఉద్దేశాలను మరుగుపరిచి, పక్కనబెట్టి కొసరు ఉద్దేశాల జోలికివెళ్ళడం అంటే అజ్ఞానం, అవివేకం మరియు మూర?త్వమే అవుతుందన్నారు.

ఎస్సీ సమూహాలకు అన్యాయం ఏరూపంలో జరిగిందని, ఎందుకు జరిగిందని, ఎప్పుడు జరిగిందని, ఎక్కడ జరిగిందని మరియు ఎలా జరిగిందని? అన్న విషయాలను లోతుగా చర్చించి, తెలుసుకొని.. వెనుకబాటుతనానికి కారణాలు, కారకులు ఎవరు? తగినంత ప్రాతినిధ్య ఫలాలు ఎందుకు అందుకోలేక, పొందలేకపోతున్నారు? నిజానికి వర్గీకరణ శాశ్వత పరిష్కారం చూపుతుందా? లేక? ఒక చిన్న సమస్యను పరిష్కరించబోయి.. ఒక పెద్ద సమస్యను స ృష్టించుకోవడం అవుతుందా? ఇదే వర్గీకరణ పరిష్కారం అనుకుంటే.. దేశంలో మెజారిటీ రాష్ట్రాలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయి? ఇత్యాది మౌలికమైన ప్రశ్నలు మనముందరవున్నాయని తెలియజేయక తప్పదన్నారు. సుప్రీంకోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి నేత ృత్వంలోని 7 గురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం మెజారిటీ తీర్పుప్రకారం, మాలలకే కాకుండా, మాదిగలకు, దేశంలోని 1263 కులాలకు కూడా నష్టదాయకమే. మాదిగలు వాంచించిన, కాంక్షించిన మరియు కోరుకున్న ప్రకారం ఈ తీర్పుతో నెరవేరదు మరియు జరగదన్నారు.



మాదిగలు కోరుకుంటున్నది, మాలలతో 26 కులాలతో కూడిన సమూహంతో సంబంధం లేకుండా.. మమ్ములను మాత్రమే 18 కులాలతో కూడిన సమూహంతో ప్రత్యేక గ్రూపుగా, తరగతిగా చేయమని, ఉంచమని మరియు పెట్టమని కోరుతున్నారన్నారు. ఈ తీర్పు ప్రకారం అలా కుదరదన్న సంగతి తెలుసుకుంటే మంచిది. ఎవరైతే నిజంగా ""వెనుకబాటుకు గురైనారో, అన్యాయం జరిగిందో మరియు తగినంత ప్రాతినిధ్యం""లేదో.. వారిని నిర్ధిష్ట వాస్తవిక గణాంకాలు, లెక్కలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని జనగణనశాఖ నివేదికల ఆధారంగా రాష్ట్రాలు ముందుకుపోవచ్చు అని, తన అభిప్రాయాన్ని తప్పనిసరి కాని, అదేశాల రూపంలో ఇచ్చిందన్నారు.

ఇందులో మరో ప్రమాదకర అభిప్రాయాన్ని కూడా క్రిమిలేయర్ రూపంలో 4 గురు మెజారిటీ సభ్యుల అభిప్రాయాన్ని వెల్లడించడం జరిగిందన్నారు.

ఇప్పుడు చెప్పండి ఈ తీర్పు మాదిగలకు న్యాయం చేకూరుస్తుందని ఇప్పటికీ చెప్పగలరా, నమ్ముతున్నారా? నిజంగా మాదిగ సోదరులకు గానీ, ఉత్తరాదిలో ఇక్కడి మాల సమాంతర కులాలకు గానీ అన్యాయం జరిగిందని వాస్తవిక లెక్కలు సంబంధిత శాఖలు బయటపెట్టిన తరువాత ఉషా మెహ్రా కమిషన్ ""కంక్లూజన్/ముగింపు"" అభిప్రాయంలో పేర్కొన్న ప్రకారం ఆర్టికల్ -341కు క్లాజ్ 3ని చేర్చుకుని పార్లమెంటులో ఆర్టికల్ - 368 ప్రకారం రాజ్యాంగ సవరణ ద్వారా ముందుకెళ్ళచ్చు అన్నది. దానిని అమలు చేయమని అడగడం సరైనదికాదని అన్నారు. అంతేతప్పా వేరే మార్గమేలేదని నా జాతి ముద్దుబిడ్డలకు ఈ సందఠరేగా తెలియజేస్తున్నా.

రండి అర్థంపర్థంలేని, అశాస్త్రీయ, అహేతుక మరియు అసంబద్ధ రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రాతినిధ్య అసలు ఉద్దేశానికి మరియు ఉమ్మడి కేంద్ర జాబితా యొక్క మహత్తరమైన, మహెూన్నతమైన ఆలోచనలు సహా గుర్తింపు, గౌరవం విలువ, ప్రాధాన్యత మరియు ప్రాముఖ్యతకు వ్యతిరేకమైనవి అని అన్నారు. అంతేకాకుండా బలమైన "రాజ్యాంగ మరియు రాజ్యాధికార" లక్ష్యాలకు, కాంక్ష మరియు వాంఛకు వ్యతిరేకమైన, అడ్డుగోడలాంటి, గొడ్డలిపెట్టులాంటి వర్గీకరణను నిర్ద్వందంగా, మూకుమ్మడిగా వ్యతిరేకిద్దాం, అడ్డుకుందాం అని అన్నారు. మేధావుల ముసుగులో ఇరు సమూహాలను రెచ్చగొట్టి, తమ పబ్బం గడుపుకొనచూస్తున్న స్వయం ప్రకటిత, కుహానా మేధావులకు సైతం తగినబుద్ధి చెపుదాం అని, ఒకే సజాతి సమూహాలుగా వెలుగొందుదాం అని అన్నారు. అంతేకాకుండా, భారత జాతి ముద్దుబిడ్డలంగా అందరితో కలిసి ఒక ముద్దగా, పిడికిలిగా శాశ్వతంగా, నిత్యనూతనంగా నిలుద్దాం మరియు వర్ధిల్లుదాం అని పిలుపునిచ్చారు.

ఎస్సీ మాల,మాదిగ సోదరులందరికీ నూతన ప్రజాస్వామిక విప్లవ జైభీములు మరియు బుద్ధవందనాలు తెలియజేస్తూన్నాము అన్నారు.

# మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రి భాయి పూలే

**-స్త్రీ అక్షర జ్యోతి మహిళా దిక్సూచి**




**నంద్యాల ప్రతినిధి. జనవరి 19 . పల్లె వెలుగు** దక్షిణాది ప్రైవేటు ఉపాధ్యాయులు అధ్యాపకుల ఆర్గనైజేషన్ ,ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు నంద్యాలకు చెందిన బాల అకాడమీ విద్యా సంస్థ ప్రధానో పాధ్యాయురాలు మాధవీలత ఎంపికయ్యారు.ఉత్తమ ప్రతిభావంతురాలుగా గత 20 సంవత్సరాలుగా బాల అకాడమీ విద్యా సంస్థ ప్రధాన ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఉత్తమ నాణ్యత, ఆధునికతో కూడిన విద్యా విధానాన్ని విద్యార్థులకు అందిస్తున్నారు స ృజనాత్మకతతో కూడిన విద్యను మొదటిసారిగా ప్రారంభించి కొనసాగిస్తూ సాధారణ ప్రతిభ కలిగిన విద్యార్థులు సైతం మొదటి ర్యాంకులు తెచ్చేలాగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థులను అత్యున్నత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో ఆమె చేస్తున్న నిర్విరామక ృషిని సేవలను ,అంకిత భావాన్ని స్ఫూర్తిని గుర్తించిన దక్షిణాది ప్రైవేటు ఉపాధ్యాయుల ఆర్గనైజేషన్ నిర్వాహకులు 2025 జనవరి 3వ తేదీన సావిత్రిబాయి పూలే జయంతి సందఠరేగా మాస ఉత్సవాలలో భాగంగా గుంటూరులో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు చేతులమీదుగా సావిత్రిబాయి పూలే జాతీయ ప్రతిభా అవార్డును మాధవీలత అందుకోవడం జరిగినది.ఈ కార్యక్రమం గుంటూరు లోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నందు నేడు దక్షిణాది రాష్ట్రాల నుండి సెలెక్ట్ చేసిన ఉత్తమ ప్రిన్సిపల్స్ మరియు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడమైనది .ఈ పై కార్యక్రమంని వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు వరల్డ్ రికార్డు గా ప్రకటించి సర్టిఫికెట్ ప్రదానం చేయడమైనది ఒకే వేదిక మీద సుమారు 185 ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయులని ఒకే వేదిక మీద వివిధ రాష్ట్రాల నుండి సన్మానించడం వరల్డ్ రికార్డు గా పేర్కొనడమైనది. మహిళ విద్యావంతురాలు అయితే కుటుంబ భవితవ్యం మరియు దేశం యొక్క స్థితిగతులలో అనూహ్యమైన మార్పు సాధించవచ్చు అని ఎంఎల్సి కె.ఎస్.లక్ష్మణరావు ప్రొఫెసర్ వసుంధర దేవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, మాలినేని. పెరుమాళ్ళు చైర్మన్ మాలినేని గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ,అంగలకుదురు గాయత్రీ దేవి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ గుంటూరు, ఎన్. వెంకటేశ్వర్లు స్టేట్ ప్రెసిడెంట్ యుటిఎఫ్ , కె.వసుంధర ప్రొఫెసర్ బయోటెక్నాలజీ పాల్గొన్నారు.






SOUTHERN PRIVATE LECTURERS TEACHERS ORGANISATION (SPLTO)

(Regd. No. 49 of 2024)

Savitri Bai Phule National Prathibha Awards 2025

Certificate

This certificate is awarded to Smt. R. MADHAVI LATHA

working as Principal, Bala Academy Ravindra High School, Nandyal.

we offer services provided in the field of literature and education.

Dr. P. Nagaiah
State President & Founder
SPLTO

Sri. K. S. Lakshmana Rao
M.L.C., Krishna - Guntur,
Hon'ble President, SPLTO

# వైభవంగా సంఘమిత్ర సేవాసమితి 31 వ వార్షికోత్సవం







**నంద్యాల ప్రతినిధి. జనవరి 19 . పల్లె వెలుగు**):నంద్యాల జిల్లా, సంఘమిత్ర సేవాసమితి 31 వ వార్షికోత్సవం, స్థానిక ప్రథమ నంది దేవస్థాన మండలి వైయస్ఆర్ కళ్యాణ్ మండపం నందు ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది.సాయంత్రం 5-30 నిమిషాలకు వేలుకూరి సురేష్ కుమార్, భూమా బ్రహ్మానంద రెడ్డి, గంగా దాసరి నరసింహారెడ్డి మొదలగు వారు జ్యోతి ప్రజ్వలన, భారత్ మాతకు మాలార్పణ, ధ్వజారోహణ కావించడంతో కార్యక్రమం మొదలైనది. తదుపరి

ఛాయాచిత్ర ప్రదర్శనను బాదామి మల్లికార్జున గుప్తా జ్యోతి ప్రజ్వలన చేయగా ట్రాపిక్ సీఐ మల్లికార్జున గుప్తా ప్రారంబించారు. ఛాయాచిత్రాలు మన జీవితంలోని మధురాను భూతులను లో మనకు గుర్తు చేస్తాయని, మన సంస్క ృతి సాంప్రదాయాల పదిమందికి పంచ గలుగుతామని వివరించారు.సంఘమిత్ర అధ్యక్షులు కర్నాటి నాగ సుబ్బారెడ్డి అధ్యక్షుని తొలిపలుకులుగా వధాన్యుల సహకారం తో సంఘమిత్ర నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలను క్లుప్తంగా వివరించారు.తదుపరి కార్యక్రమంలో చిన్నారులు తమదైన శైలిలో సందేశాత్మకమైన నాటికలు ముఖ్యంగా సెల్ ఫోన్ వాడటం వల్ల ఉపయోగాలు అతిగా ఉపయోగించడం వల్ల జరిగే అనర్థాలను చక్కగా వివరించారు. మన తోటి యావత్ మానవాళికి ఆహారం అందిస్తున్న మన నేస్తం అయినా రైతన్నల కష్టాలు సుఖాలను వివరిస్తూ రైతన్నలకు మన సహాయ సహకారాలు అందించ వలసినదిగా న ృత్యరూపకం ద్వారా వివరించారు.అలాగే ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న ప్లాస్టిక్ అనే భూతాన్ని పారద్రోలి నంద్యాలను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చి దిద్దడానికి ఎలా పాటుపడాలో వివరిస్తూ "ప్లాస్టికాసురుడు" అనే న ృత్య రూపకం ద్వారా చక్కగా వివరించారు. అలాగే మనం ఈరోజు సురక్షితంగా, ఆనందంగా ఉండడానికి కారణమైన మన నేస్తాలైన ఆర్మీ జవాన్ల త్యాగా రూపాన్ని తెలియడం, ఆరోగ్యానికి సంబంధించిన యోగ మన భారతీయ కళలలో భాగం అయిన యోగ చాప్ పిరమిడ్లు చెక్కభజన మొదలగు కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగినది.సదరు కార్యక్రమంలో ముఖ్య అతిథి భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ సంఘమిత్ర నిరాశ్రిత బాలుర ఆవాసాంలో తాను ఒక కుటుంబ సభ్యుడుగా ఉండడానికి గర్విస్తున్నానని, నంద్యాల ప్రాంత ప్రజలకు సేవ అందించడం లో ముందుంటానని తెలియజేశారు. అలాగే ఏలుకూరి శ్రీనివాస్,ఏలుకూరి సురేష్ కుమార్, గంగ దాసరి నరసింహారెడ్డి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ప్రతి ఒక్కరూ తమ తోటి వారికి కొంతైనా సహాయ సహకారాలు అందిస్తూ వారి యొక్క బాగోగులను వారి యొక్క సమస్యలను అర్థం చేసుకొని భారతావనిని ముందుకు నడపాలని కోరారు.సంఘమిత్ర కార్యదర్శి చిలుకూరు శ్రీనివాస్ కార్యదర్శి నివేదికలో 40 చెంచుగూడలలో నిరంతర వైద్య సేవలు, ఐయమ్ ఏ మహిళా వైద్యుల సహకారంతో మాసిక ప్రసూతి వైద్య సేవలు అలాగే గ్రామీణ యువత లో కంప్యూటర్ యందు శిక్షణ అందించటానికి కొత్తపల్లి కేంద్రం గా ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. అలాగే నిరుద్యోగ యువతలకు ఆర్ఆర్బి, బ్యాంక్ మరియు కాంపిటీటివ్ ఎగ్జాంలో సంబంధించిన శిక్షణ, మెటీరియల్ను అందించడం వారికి సహాయ సహకారాలు అందించడం విద్యార్థులకు విద్యా వైద్యం ఆరోగ్యం వసతి కల్పించడమే కాక వారికి వెన్నంటి ఉండడం వారి సర్వాంగీన ఉన్నతికి సంఘమిత్ర కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమాల నిర్వహనకు సుమారు 1500 మంది దాతల సహాయ సహకారాలు ఆశీస్సులు అభినందనలే కారణమని చిలుకూరి శ్రీనివాస్ తనదైన శైలిలో వివరించడం జరిగినది.కార్యక్రమంలో సుమారు 1000 మంది దాతలు అభ్యాసికల చిన్నారులు తల్లిదండ్రులు అతిథులు సంఘమిత్ర కమిటీ సభ్యులు నంద్యాల ఆర్ఎస్ఎస్ ప్రాంత సేవ స్వయం సేవకులు మరియు ప్రాంత సహ సేవా ప్రముఖ్ కామునూరు మనోహర్ పాల్గొనడం జరిగినది ముఖ్య వక్త శ్రీ బాలి శెట్టి సుబ్బలక్ష్మయ్య సంఘమిత్ర సేవా సమితిఅనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నదని అలాగే భారతదేశ అభ్యున్నతికి ప్రతి విషయంలో సాంప్రదాయం లలో విలువలను పెంచుతు సైనికుల లాగా ప్రతి ఒక్కరూ ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని భారతదేశాన్ని ప్రపంచ దేశంలో ముందు ఉంచాలని వివరించడం జరిగింది.వందన సమర్పణ శాంతి పాఠం తో కార్యక్రమం సంపన్నమైంది.అథితులందరు విందును ఆస్వాదించి నిష్క్రమించాడం జరిగింది.





## శిరివెళ్ల రెండవ వాగు నుంచి మనసు అక్రమ తవ్వకాలు యదేచ్ఛగా పట్టించుకోని అధికారులు.

**నంద్యాల జిల్లా:-** శిరివెళ్ల మండలం ప్రతినిధి :-జనవరి 19 (నంది పత్రిక) శిరివెళ్ళ రెండవ వాగునుంచి మొరుసు అక్రమ తవ్వకాలు. మల్లెలమ్మ దేవాలయం సమీపంలో ఒక గౌడౌన్ కు తరలిస్తున్నట్లు సమాచారం. కొద్ది రోజులుగా భారీగా మొరుసు తరలిస్తున్నట్లు సమాచారం. నిత్యం మొరుసు పెద్ద సంఖ్యలో తరలిస్తున్న చోద్యం చూస్తున్న అధికారులు. మొరుసు మాఫియా వెనుక పెద్ద,పెద్ద తలకాయలు ఉండడంతో అధికారులు అటువైపు వెళ్ళాలంటే అధికారులు బయపడుతున్నట్టు తెలుస్తోంది. అనుమతులతో తరలిస్తున్నారా,అనుమతులు లేకుండా తరలిస్తున్నారా అనేది అధికారులు చెప్పాల్సిన అవసరం ఉంది. మరో వైపు మాఫియా మాత్రం అందరికీ చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని మొరుసు తరలిస్తున్నారని ధైర్యంగా చెప్పుకోవడం విశేషం. మొరుసు తరలించడం వల్ల రోడ్డు పాడైపోయి ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. శిరివెళ్ల,రుద్రవరం వెళ్ళే రహదారిలో జరుగుతున్నట్టు సమాచారం.

## మానవత్వం చాటుకున్న తోటగిరి యువకులు,

### అనాధ సాదు శవానికి అంత్యక్రియలు చేసిన యువకులు,



**ఆత్మకూరు జనవరి19 పల్లె వెలుగ** నేటి ఆధునిక సమాజంలో ఎదుటి వ్యక్తిని కూడా పలకరించలేనంత సమయం లేకుండా బిజీ బిజీ జీవితం గడుపుతున్న కరణంలో ఓ అనాధ సాదు శవానికి అంత్యక్రియలు చేసి యువకులు మానవత్వాని చాటుకున్నారు, యువత అంటే చెడు వ్యసనాలకు బానిసలై సమాజం పట్ల బాధ్యత లేకుండా విచ్చలవిడిగా జీవనం సాగిస్తున్నారని దానికి చెంప పెట్టేలా సమాధానం చెబుతూ శవానికి బాధ్యతగా అంతక్రియలు చేశారు, యువత అంటేనే నేడు సమాజంలో తాగుడు జూదం మత్తు పదార్థాలకు బానిస య్యారనుకునేవారు సమాజంలో సేవలో మేము సైతం అంటూ యువత ముందుకు రావడంతో ఎస్సై నారాయణరెడ్డి, ఏఎస్ఐ శంకర్ రెడ్డి తో, పాటు ప్రజలు యువతను అభినందిస్తున్నారు, వివరాల్లోకి వెళితే పట్టణ శివారులోని చక్రం హెూటల్ సమీపంలో భిక్షటన చేసుకునే ఓ సాధువు ఉన్నట్లుండి కుప్పకూలి పడిపోయి మ ృతి చెందాడు, అది గమనించిన పట్టణంలోని తోటగేరికి చెందిన యువకులు అనాధ సాదు శవానికి సాంప్రదాయ బద్దంగా అంత్యక్రియలు చేశారు,



## శ్రీశైలం లో ఏనుగులచెరువు వద్ద పారిశుద్ధ్య కార్యక్రమం











**శ్రీశైలం. జనవరి 19 . పల్లె వెలుగు** శ్రీశైలం కార్యక్రమాలలో భాగంగా ఏనుగుల చెరువు వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది.మనఊరు మనగుడి మన బాధ్యత స్వఛరేద సేవాసంస్థ, నంద్యాల జిల్లా విభాగం వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సంస్థకు చెందిన సుమారు 180 మందికి పైగా స్వఛరేదసేవకులు స్వఛతే కార్యక్రమాలకు హాజరయ్యారు.కాగా ఈ స్వఛరేద సేవా సంస్థవారు నిన్నటి ఆదివారం ఘంటామఠం ప్రాంగణం, గంగాభవానీ స్నానఘట్టాలు, పాతాళగంగ స్నానఘట్టాలు, శిఖరేశ్వరాలయం వద్ద గల పుష్కరిణి మొదలైన చోట్ల ఈ స్వఛతే కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వఛతే కార్యక్రమములో ఈ ఉదయం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ స్వఛే శ్రీశైలం లక్ష్యసాధనలో భాగంగా క్షేత్రపరిధిలో విస్త ృతంగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే మనఊరు మనగుడి %--% మన బాధ్యత సంస్థ వారిచేత ఈ స్వఛతే కార్యక్రమం నిర్వహింపజేయడం జరిగిందన్నారు. ఆ సంస్థ స్వఛరేద సేవకులందరు కూడా ఎంతో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ఈ సందఠరేగా దేవస్థానం తరుపున వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఇంకా వారు మాట్లాడుతూ అందరి సహకారంతోనే క్షేత్రాన్ని పరిశుభ్రంగా ఉంచడం వీలవుతుందన్నారు.ప్రతి గురువారం కూడా క్షేత్రపరిధిలో ఈ విస్త ృత పారిశుద్ధ్యకార్యక్రమం జరిపించబడుతుందన్నారు. దేవస్థానం సిబ్బందితో పాటు స్థానికులందరు కూడా ఈ కార్యక్రమములో పాల్గొని స్వఛే శ్రీశైల కార్యక్రమానికి సహకరించాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమానికై క్షేత్రపరిధిలో క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం జరిగిందన్నారు. కాగా ఇప్పటికే మనఊరు మనగుడి మన బాధ్యత స్వఛరేద సేవాసంస్థ, నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్, తమిళనాడుతో పాటు పలు ఇతర రాష్ట్రాలలోని 123 ఆలయాలలో స్వఛతే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లుగా ఆ సంస్థ వ్యవస్థాపకులు యం.వి శివ కుమార్ రెడ్డి తెలియజేశారు. మన రాష్ట్రంలోని అహెూబిళం, కసాపురం, ఒంటిమిట్ట, కాల్వబుగ్గ, మంత్రాలయం తదితర క్షేత్రాలలో ఈ స్వఛతే కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన అన్నారు.. ఈ రోజు జరిగిన స్వఛతే కార్యక్రమములో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.









# నేత్రపర్వంగా గోదా రంగనాథుల కళ్యాణమహోత్సవం





**-నిత్యకళ్యాణం పచ్చతోరణానికి శ్రీకారం చుట్టిని జీయర్ స్వాములు**

**-గోదాగోకులం నిర్వహించే ధార్మిక సేవలు ప్రశంసనీయం**

**-మాజీ మంత్రి టి.జి.వెంకటేశ్**

కర్నూలు . జనవరి 19 . పల్లె వెలుగు ):కర్నూలు శివారులోని గోదాగోకులం నందు వెలిసిన గోదా రంగనాథుల స్వామివారి కల్యాణమహోత్సవం అత్యంత నయన మనోహరంగా జరిగినది. ఈ వేడుకలో వేలాది మంది భక్తులు వివిధ ప్రదేశాల నుండి పాల్గొన్నారు.త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ ప్రత్యక్ష పర్యవేక్షణలో , వారి అనుగ్రహ భాషణంతో ఆద్యంతం హ ృదయోల్లాసంగా, జరిగినది. వేద పండితులు రమేశ్ భట్టారాచార్యులు, కిరణ్ భట్టారాచార్యులు, లక్ష్మీనారాయణాచార్యులు మహేశాచార్యులు, ఆధ్వర్యంలో సభా ప్రార్ధన, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, గోత్ర ప్రవరలు, పాదపక్షాళన, కన్యాదానం, మంగళాష్టకాలు, గుడజీలకరం, మంగాళ్య పూజ, మాంగళ్య ధారణ, అక్షతారోపణం, వారణమాయిరం, మాలమార్పిడి, శాత్తుమురై, తీర్థ ప్రసాద గోష్టి, మొదలైన తంతులు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో టి.సాయిరాం, యం. బాలస్వామి, వై. రమణ కళా బ ృందం సందరోచితమైన కీర్తనలతో ఆద్యంతం అలరింపచేశారు. పాల్గొన్న వేలాది మంది భక్తులకు గోదా గోకులం పరివారం షడ్రుచోపేతమైన భోజనాలు అందించారు. నిత్యకళ్యాణం పచ్చ తోరణానికి శ్రీకారంలి విశ్వ కళ్యాణ శ్రేయస్సుకై గోదాగోకులం కేంద్రంగా నిత్యకళ్యాణం పచ్చ తోరణానికి త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామివారుశ్రీకారం చుట్టారు. నేటి నుండి 365 రోజులు స్వామి వారికి ఈ కళ్యాణ వైభోగం నిర్వహించ నున్నట్లు వారు తెలిపారు.గోదాగోకులం ధార్మిక సేవలు ప్రశంసనీయమని మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి. వెంకటేశ్ కొనియాడారు. ఇక్కడికి వచ్చినప్పుడల్లా ఎంతో ప్రశాంతత దొరుకుతుందని, ప్రతి ఒక్కరూ ధార్మిక చింతన అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో త్రిదండి బ ృందావన రామానుజ జీయర్ స్వామి, త్రిదండి శఠగోపముని రామానూజ జీయర్ స్వామి, తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మకర్తల మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకుడు పెరుగు పురుషోత్తం రెడ్డి, టి.జి.శివరాజ్, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, యం.రాంభూపాల్ రెడ్డి, ఇటిక్యాల పుల్లయ్య, గోదాగోకులం సభ్యులతో పాటు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.









# 3, వేల లీటర్లు బెల్లపు ఊట ధ్వంసం.... కేసు నమోదు,





**సిద్దాపురం గ్రామ సమీపంలో కార్డెన్ సర్చ్ నిర్వహించిన పోలీసులు,**

**వాహనాల పత్రాలు సరిగ లేనివి 11 ద్విచక్ర వాహనాలు సీజ్,**

**అనుమానాస్పద ఇళ్లలో సోదాలు నిర్వహించిన పోలీసులు,**

ఆత్మకూరు జనవరి 19 పల్లె వెలుగు ఆత్మకూరు మండల పరిధిలోని సిద్దాపురం గ్రామ శివారులోని నల్లమల అడవి ప్రాంతంలో కార్డన్. సర్చ్. నిర్వహించి , నాటు సారా తయారు చేస్తున్న బట్టీలను తయారు సిద్ధంగా ఉన్న చేసి కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ రాము ఎస్సై నారాయణరెడ్డిలు అన్నారు, ఆదివారం జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలు డి.ఎస్.పి రామాంజి నాయక్ సూచనల మేరకు సిద్దాపురం గ్రామం అడవి ప్రాంతంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు, ఈ సందరరేగా సిఐఎస్ఐలు మాట్లాడుతూ సిద్దాపురంగ్రామ సమీప అడవి ప్రాంతంలో నాటు సారా తయారీ చేస్తున్న బట్టీలను సారా తయారీకి సిద్ధంగా ఉన్న16 డ్రమ్ములలోని 3. వేల లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేయడం జరిగిందన్నారు, అలాగే 30 లీటర్ల నాటు సారాను పత్రాల సరిగా లేని 11, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు,అనుమానాస్పద ఇళ్లలో సోదాలు నిర్వహించిన పోలీసులు నిర్వహించారు,

నాటు సారా కాస్తున్న బట్టి యజమానులు పోలీసుల రాకను గమనించి అక్కడినుండి పరారయ్యారు, విక్రీయం రవాణా చట్ట రిత్య నేరమని సారాను వ ృత్తిగా ఎంచుకున్న వారు తయారీని మానుకోవాలన్నారు, మండలంలోని సిద్దాపురం గ్రామంలోని ఎక్కువ శాతం సార తయారు చేస్తున్నారని సారా తయారీని మానుకోకపోతే , ఎంతటి వారైనా సరే చట్టా వ్యతిరేకత కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,

ఈ దాడులలో ఆత్మకూరు టౌన్ సీఐ రాము, ఎస్ ఐ నారాయణరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి హామీలకు.. 24 గంటల్లోనే కార్య రూపం..





## పిజిఆర్ఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసిన జిల్లా కలెక్టర్

**కడప, చీఫ్ బ్యూరో జనవరి 19 :పల్లె వెలుగు** మైదుకూరు పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్తూర్ల విషు? వందన కుటుంబానికి.. ఇచ్చిన హామీలను 24 గంటల్లోపే తీర్చేందుకు.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులతో కలిసి తక్షణ చర్యలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మరింత బలం చేకూరేలా.. రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యక్షంగా అందిన వినతుల పట్ల జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తక్షణమే స్పందించారు. వినతులు అందిన 24 గంటల్లోపే అర్జీదారులకు పరిష్కార నివేదికను అందివ్వడం జరిగింది. వివరాల్లోకి వెళితే..

స్వర? ఆంధ్రా, స్వఛ్ే ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా.. స్వఛతే దివస్ (ప్రతి నెల 3వ శనివారం) అమలుకు శ్రీకారం చుట్టేందుకు శనివారం మైదుకూరు మున్సిపాలిటీకి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినాయకనగర్ లో నివాసముంటున్న వేల్తుర్ల విషు? వందన నివాసాన్ని సందర్శించారు. తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసి.. చెత్త ద్వారా సంపదను స ృష్టించవచ్చు అన్న.. ప్రభుత్వ సూచనలను తూచా పాటిస్తూ ఇంట్లోనే కిచెన్ గార్డెన్, పూల మొక్కలను పెంచుతూ.. ఎందరో మహిళలకు ఆదర్శంగా నిలిచిన గ ృహిణీ విషు? వందనను అభినందిస్తూ.. వారి కుటుంబ జీవన స్థితిగతులను, కుటుంబ సభ్యుల విద్య ఉద్యోగ ఉపాధి ఆదాయ వనరులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వందన కుటుంబ సభ్యులు వారి కుటుంబ జీవనం మెరుగు కోసం, కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకునేందుకు... ప్రభుత్వ సాయం కోరుతూ వినతి పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేయడం జరిగింది. వారికి తప్పక సాయం చేస్తామని హామీఇస్తూ.. అర్హతలను బట్టి వెంటనే.. వారి కుటుంబానికి అవసరమైన సహకారాన్ని అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి అదేశించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా.. సంబంధిత అధికారులతో మాట్లాడి.. 24 గంటల లోపే అర్జీదారుల కుటుంబానికి పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే.. ఆదివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ తోకలిసి విషు? వందన నివాసానికి వెళ్లారు. ఆ కుటుంబానికి సంబంధించి మొత్తం 6 వినతులు అందగా.. రెండింటిని వెంటనే తీరుస్తూ మిగతా వాటికి సంబంధించి.. వారి అర్హతలు, ప్రభుత్వ నిబంధనలు, షరతులకు లోబడి వారు కోరిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వి.సుబ్బారాయుడుకు డిఆర్డీఏ ద్వారా వ ృద్ధాప్య పెన్షన్ మంజూరు చేస్తూ అనుమతి పత్రాన్ని అందించడం జరిగింది . రెండు కాళ్ళు పనిచేయని లక్ష్మీదేవికి డిఎంహెచ్ఓ, ఆరోగ్యశ్రీ ద్వారా.. ప్రభుత్వం నుండి వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది

ఉపాధి కోసం వెల్డింగ్ మిషన్ కోసం ఆర్థిక సాయం కోరిన సుబ్బారాయుడుకు పరిశ్రమల శాఖ, మెప్మా ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు వారి నుండి కొటేషన్ కూడా తీసుకోవడం జరిగింది .

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విషు? వందనకు నైపుణ్యాలను పరిశీలించి డిఆర్డీఏ శాఖలో ఔట్ సోర్సింగ్ ద్వారా డేటా ఎంట్రీ ఆపరేటర్ గా ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు జీవనోపాధి మెరుగు కోసం టాక్సీ వాహనం (ఎత్రిగా) కొనుగోలు చేసేందుకు వి.నాగేంద్ర బాబుకు ఆర్థిక సాయం అందించేందుకు బీసీ కార్పోరేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగింది బి.టెక్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నంలో ఉన్న నీరజ్ చందుకు.. అర్హత ప్రమాణాలను బట్టి.. జాబ్ మేళా సమయంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారులి. రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతిపత్రాలు అందించిన వెంటనే.. ఆయన ఇచ్చిన హామీల మేరకు.. 24 గంటల్లోపే క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా అధికారులు తమ ఇంటికొచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు తీసుకోవడం అభినందనీయం అని.. విషు? వందన కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ) విధానం.. అర్జీదారుల్లో ప్రభుత్వంపై మరింత నమ్మకాన్ని పెంపొందిస్తోందని సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో.. డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డిలు, బీసీ కార్పోరేషన్ ఈడీ జయసింహా, స్థానిక రెవెన్యూ, మున్సిపల్, మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## పల్నాడు జిల్లాలో ఇద్దరు విఆర్ఓల సస్పెండ్ వేటు

**పల్నాడు ప్రతినిధి :-జనవరి :-19 పల్లె వెలుగు** పల్నాడు జిల్లాలో ఇద్దరు విఆర్ఓ లపై సస్పెన్షన్ వేటు పడింది. విధుల్లో నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణల కారణంగా యడ్లపాడు-1 విఆర్ఓ మహబూబ్ సుభాని గొల్లపల్లి మండలం సరికొండ పాలెం విఆర్ఓ రవి నాయక్ లను సస్పెండ్ చేశారు. సరికొండపాలెం గ్రామంలో అసైన్డ్ భూములను తన కుటుంబ సభ్యుల పేరుతో విఆర్ఓ రవి నాయక్ ఆన్లైన్లో నమోదు చేశాడు. ఈ మేరకు ఇద్దరు విఆర్ఓ లను సస్పెండ్ చేస్తూ ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## సంఘమిత్ర 31 వ వార్షికోత్సవంలో పాల్గొన్న బిజెపి జిల్లా కోఆర్డినేటర్ అభిరుచి మధు.



**నంద్యాల ప్రతినిధి జనవరి 19 పల్లె వెలుగు** స్థానిక నంద్యాల పట్టణం లో సంఘమిత్ర 31వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలు కనుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా కోఆర్డినేటర్ అభిరుచి మధు ముఖ్యఅతిథులుగా పాల్గొనడం జరిగింది.లిఅంతేకాకుండా బిజెపి నాయకులు టిడిపి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ట్రాఫిక్ సి.ఐ. మల్లికార్జున గుప్తా, అధికారులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.






## అ'పూర్వ' కలయిక 17ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు..

**బనగానపల్లె ప్రతినిధి :- జనవరి :-19 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా బనగానపల్లె లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. 2006బి2008 ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థులు ఒకే చోట కలుసుకోని నేటి జీవితంలో ఏ వ ృత్తిలో సంబంధిత ఉద్యోగాలలో వారి జీవనం సాగిస్తున్నారని అంశాలలో చర్చించుకొని తోటి స్నేహితులను చూసి ఒకరికొకరు అలింగనం చేసుకొని తరగతి గదిలో చేసిన అల్లర్లను జ్ఞాపకం చేసుకొని సంతోషంతో ఉప్పొంగిపోయారు. సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకోవడం సంతోషం వ్యక్తం చేశారు ముందు ముందు ఇలాగే మరెన్నో కార్యక్రమాలు చేసుకుని తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అలాగే తాము చదువుకున్న బనగానపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఏదైనా చేయాలని కోరిక ఉందని త్వరలోనే మేమందరం కలిసి చర్చించుకుని కళాశాలకు మా తోటి సహాయం చేయాలనే భావంతో ఉన్నామని అన్నారు.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను,లైబ్రేరియన్ లను సన్మానించి, పాదాభివందనం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పూర్వపు విద్యార్థి,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..



## యాగంటిలో ప్రారంభమైన యాగంటి శివదీక్షలు

### దీక్ష స్వీకరించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి

**బనగానపల్లె ప్రతినిధి :-జనవరి :-19 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి శివదీక్ష మాలధారణ మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి.నంద్యాల జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల రెడ్డి ఉదయాన్నే దేవస్థానం వచ్చి శివదీక్ష స్వీకరించారు. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలదీక్ష (41 రోజులు) పాటించి మహ శివరాత్రికి దీక్ష విరమిస్తారు. స్వతహాగా శివభక్తితత్పరాయణుడైన కాటసాని 1991లో తానే స్వయంగా యాగంటి శివమాల దీక్షను ప్రారంబించి అప్పటినుంచి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది మాలధారణ చేపట్టి గత 34 ఏళ్లుగా ఈ దీక్షపాటిస్తూ వస్తున్నారు. అదేక్రమంలో ఆదివారం ఉదయం సతీసమేతంగా యాగంటి క్షేత్రానికి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శివదీక్ష చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని, ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమామహేశ్వరమ్మ దంపతులకు ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు.గరాలేయంలో స్వామివారి పూజలు, మాలధారణ అనంతరం వారికి ఆలయ అర్చకులు వేదమంత్రోఛ్ఛరేణలతో స్వామివారి ఆశీస్సులతో తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో యాగంటి దేవస్థానం ఈవో బి చంద్రుడు , శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదానసత్రం ఉపాధ్యక్షులు దస్తగిరి రెడ్డి, కోశాధికారి వై రామారెడ్డి, పాతపాడు చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ప్రధాన పూజారి మహేశ శర్మ, దేవేంద్ర శర్మ, లోకనాథ శర్మ, రాఘవేంద్ర శర్మ సత్యనారాయణ శర్మలు పాల్గొన్నారు.



## చంద్రబాబు వెనుక మేమున్నాం

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా భరోసా



**విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 19పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధి కోసం చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలకు.. కేంద్రం నుంచి సంపూర? సహకారం ఉంటుందని అమిత్ షా భరోసా ఇచ్చారు. ఎన్డీఆర్ఎఫ్ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాంలో ప్రసంగించిన అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రం విధ్వంసానికి గురయిందన్నారు. అయితే ఎంత విధ్వంసానికి గురయిందో అంతకు మూడింతలు సాయం చేసి ఏపీని అభివ ృద్ధి చేసేందుకు చంద్రబాబుకు సహకరిస్తామన్నారు. అమరావతిని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే మోదీ ప్రభుత్వం రాగానే రూ. 27 వేల కోట్లను హడ్కో, ప్రపంచ బ్యాంక్ ద్వారా అందించామన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టులో నీళ్లను 2028కల్లా పారిస్తామని భరోసా ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ ను లాభాల్లోకి తీసుకు వచ్చేందుకు కేంద్రం కావాల్సినంత సాయం చేస్తుందన్నారు. అమిత్ షా ప్రసంగం అంతా ఉత్సాహంగా సాగింది. తన ప్రసంగంలో చంద్రబాబు ఏయే అంశాలను ప్రస్తావించారో వాటన్నింటికీ భరోసా ఇచ్చారు. ఆరు నెలల్లోనే మూడు లక్షల కోట్ల వరకూ ప్రాజెక్టులు, సాయం అందించామన్నారు. అంతకు ముందు చంద్రబాబు ప్రసంగంలో ఏపీ వెంటిలేటర్ నుంచి బయటపడినా ఇంకా పేషంట్ గానే ఉంది. ఇటీవలి కాలంలో అమరావతి, పోలవరంకు చేసిన సాయంతో ఏపీకి ఎంతో మేలు జరుగుతుంది. ఈ సహకారం ఇలా కొనసాగాలని విజ్ఞప్తి చేశారు. భారత్ గ్లోబల్ లీడర్ కావాల్సి ఉంది. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, స్పేస్ టెక్నాలజీ, డేటా సైన్స్ రంగాల్లో ద ృష్టి పెట్టాల్సి ఉంది. ప్రధాని మోదీ నాయకత్వంలో 2047 కల్లా భారత్ నెంబర్ వన్ అవుతుంది. ఎవరూ ఆపలేరన్నారు. గత ఆరు నెలల కాలంలో కేంద్రం ఎంతో సహకరించిందని కీలకమైన ప్రాజెక్టుల్ని కేటాయించారని అన్నారు. పవన్ కల్యాణ్ కూడా కేంద్రం అందిస్తున్న సహకారానికి క ృతజ్ఞతలు తెలిపారు.





# శ్రీశైలం లో పల్లకీ ఉత్సవం

**శ్రీశైలం. జనవరి 19 .పల్లె వెలుగు** శ్రీశైలం పల్లకీ ఉత్సవం లోకకల్యాణంకోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర?మి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.

# జయంతి రావు వృత్తిపట్ల నిబద్ధత వ్యవహరించారు
## పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర బాబు






**విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 19 పల్లె వెలుగు** రిటైర్డ్ అసిస్టెంట్ కమాండెడ్ కీర్తిశేషులు కే జయంతి రావు సంస్మరణ సందర్భంగా జయంతి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్న నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి.ఎస్.రాష్ట్రంలో పోలీస్ అధికారులుగా సెలెక్ట్ అయిన అనేకమందికి అత్యున్నతమైన శిక్షణ ద్వారా వారిని అత్యున్న స్థాయికి చేర్చడంలో కీలకంగా వ్యవహరించిన కె జయంతి రావు 03. తేదీన అర్ధరాత్రి విశాఖపట్నంలో మరణించారు.వారి వద్ద అప్పాలో శిక్షణ తీసుకున్న 1991 బ్యాచ్ కి చెందిన ఎస్పైలు ప్రస్తుత డి. ఎస్. పి లు ఈరోజు జయంతి రావు ని స్మరించుకుంటూ బందర్ రోడ్డు లోని నిర్మల హ ృదయ భవన్ లో జయంతి రావు సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజ శేఖర బాబు ఐ. పి. ఎస్. పాల్గొని జయంతి రావుని స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ..... జయంతి రావు వద్ద తాను కూడా 1998లో శిక్షణ తీసుకున్నారని, వీరు వ ృత్తిపట్ల నిబద్ధతతో వ్యవహారిస్తూ పలువురు అధికారులకు అత్యున్నత శిక్షణ ఇవ్వడం లో కీలకంగా వ్యవహారించారు అని అన్నారు. విధి నిర్వహణ లో అలుపెరగకుండా నిజాయితీగా ట్రైనీ సిబ్బంది క్రమశిక్షణ, సాహసం, నైపుణ్యం, వ ృత్తి పట్ల పవిత్రమైన భావన వచ్చే విధంగా తీర్చిదిద్దడం లో ఆయనకు ఆయనే సాటి అని ప్రస్తుతం అయన మనతో లేకపోయినా అయన నేర్పిన అనుభవాలు ఎప్పటికి మనతోనే ఉంటాయాని, జయంతి రావుసూార్తితో మనం ఎంతో నేర్చుకున్నాం, పోలీస్ శాఖలో అంత నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన శిక్షకుడిగా అందరినీ చాలా గొప్పగా తీర్చిదిద్దిన జయంతి రావుకి మనం అందరం నివాళులు అర్పించడం సముచితం అని అన్నారు. ఈ నేపథ్యంలో నిర్మల్ హ ృదయ భవన్ లోని శరణారద్దులకు భోజనం ఏర్పాట్లు చేయడం తోపాటు వారికి పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ తో పాటు, డి. ఎస్. పి.లు పి. వి.. మారుతీ రావు , అంబికా ప్రసాద్ ధర్మేంద్ర గారు, రాజీవ్ కుమార్ , కిషోర్ , రఘురాం మోహన్ గారు మరియు ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ జ్ఞాపకాల సందడి 2002-03
# బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..








బనగానపల్లె మండలం నందివర్గం హైస్కూల్ 2002-03 పదో తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించబడింది. 21 ఏళ్ల తరువాత మిత్రులంతా ఒకే చోట కూడి అపూర్వ జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ ప్రధానోపాధ్యాయులు పక్కిరెడ్డి , ఎస్ వి క ృషా?రెడ్డి , కుమార్ బాబు శ్రీనివాస ప్రసాద్ ఓబుల్ రెడ్డి పద్మావతి సావిత్రి అమ్మ. మొత్తం 16 మంది పూర్వపు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ముఖ్య అతిథి లు గా హాజరై, విద్యార్థుల విజయగాధలను ప్రశంసించారు. పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులతో తమ మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ, తిరుగులేని పాఠశాల కాలాన్ని గుర్తుచేశారు. పూర్వ విద్యార్థులు, సుబ్రహ్మణ్యం శివరాం నరసింహ సుధీర కల్పన విమల శిరీష సువర? సుమలత ఫారూఖ్ రసూల్అప్పటి స్మ ృతుల పయనంలో నడుచుకుంటూ, తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసి క ృతజ్ఞతలు తెలిపారు. 85 మంది పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనానికి హాజరై, వారి అనుభవాలను పంచుకోవడంతో ఈ సమ్మేళనం మరింత ఉత్సాహభరితంగా మారింది.

**సంకల్పం:** విద్యార్థులంతా పాఠశాల అభివ ృద్ధికి తమ వంతు సహకారం అందించాలని నిర?యించుకున్నారు. మిత్రబంధం, ఉపాధ్యాయుల మార్గదర్శకత అందరినీ ఆకట్టుకుంది. ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థుల హ ృదయాల్లో నిలిచిపోయే మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందనే అభిప్రాయాన్ని అందరూ వ్యక్తం చేశారు.

# డిప్యూటీ సీఎం పదవికి లోకేష్ బాబు అన్ని విధాల అర్హులే
## టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు
## సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి




**నెల్లూరు చీఫ్ బ్యూరో జనవరి 19 పల్లె వెలుగు** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రివనారా లోకేష్ బాబును డిప్యూటీ సీఎం చేయాలన్న పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసులు రెడ్డి ప్రతిపాదనను నేను సమర్థిస్తున్నాను.

**ఆ పదవికి లోకేష్ బాబు వంద శాతం అర్హులే.** రాజకీయంగా అనేక డక్కామొక్కిలు తిని, అవమానాలు ఎదుర్కొన్న తర్వాత యువగళం పాదయాత్రతో తనలోని నాయకత్వ లక్షణాలను నిరూపించుకున్నారు. లోకేష్ బాబు పోరాటపటిమను చూసి టీడీపీ కేడర్ తో పాటు రాష్ట్ర ప్రజానీకం కూడా అండగా నిలిచి ఆయన నాయకత్వాన్ని జైకొట్టింది. డిప్యూటీ సీఎం పదవికి అన్ని విధాల అర్హుడైన ఆయన పేరును డిప్యూటీ సీఎం పదవికి పరిశీలించాలని పార్టీని కోరుతున్నానన్నారు.

# తిరుమల శ్రీవారికి రూ.6 కోట్ల విరాళం



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 19 పల్లె వెలుగు** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి చెన్నైకి చెందిన వర్ధమాన్ జైన్ అనే భక్తుడు భూరి విరాళం సమర్పించారు. రూ.6 కోట్ల మొత్తాన్ని తితిదే ట్రస్టులకు ఇచ్చారు. ఎస్వీబీసీ కోసం రూ.5 కోట్లు, గోసంరక్షణ ట్రస్టు కోసం రూ. కోటి విలువైన డీడీలను రంగనాయకుల మండపంలో తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. తితిదేకి చెందిన వివిధ ట్రస్టులకు ఆయన గతంలోనూ భారీగా విరాళాలు ఇచ్చారు.

# నేడే ఉచిత మొబైల్ మెడికల్ సర్వీస్ వెహికల్ ప్రారంభం




**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 19 పల్లె వెలుగు** శ్రీ అహోబిలం మఠం పరంపరాధిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అహోబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ యతింద్ర మహాదేశికన్ ఆశీస్సులతో మొబైల్ మెడికల్ సర్వీస్ వెహికల్ సోమవారం ఉదయం 9 గంటలకు ఆళ్లగడ్డ మండలం పెద్ద కందుకూరు గ్రామంలో ప్రారంభిస్తున్నట్లు అహోబిలం పుణ్యక్షేత్రం అభివ ృద్ధి అధికారి పి రంగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అహోబిలం లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులతో ఉచిత వైద్య సేవలు మొబైల్ మెడికల్ సర్వీస్ వాహనం ద్వారా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవాల సందర్భంగా వైద్య వాహనాన్ని ప్రారంభించి స్వామి వారు పారువేట పల్లకి ఏ ఊరికైతే వెళుతుందో ఆ ఊరిలో ఉచిత వైద్య సేవలు ప్రముఖ డాక్టర్ల చేత సేవలు అందుబాటులో ఉంటాయని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు భక్తులు సద్వినిచేసుకోవాలని అహోబిల క్షేత్ర అభివ ృద్ధి అధికారి పి రంగరాజు తెలిపారు.

# తుమ్మలూరు గ్రామ శివారులలో డ్రోన్ కెమెరాలతో నిఘా



**పాములపాడు జనవరి 19 పల్లె వెలుగు :** నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ గారు మరియు ఆత్మకూరు రూరల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి సూచనలతో పాములపాడు గ్రామ శివారులలో నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే డ్రోన్ కెమెరాలను ఉపయోగించి శివారు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగింది. ఘటనా స్థలాలకు వెళ్లకుండా ఉన్నచోటు నుంచే నేరాలను పసిగట్టడం జరుగుచున్న ది అని అన్నారు పాములపాడు బస్టాండ్ నందు మీటింగ్ కండక్ట్ చేసి, ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పైన మరియు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు

# శ్రీశైలం లో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం. జనవరి 19 . పల్లె వెలుగు** శ్రీశైలం లో సాంస్కృతిక కార్యక్రమాలు

దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా ఆదివారం వాగ్దేవి సంగీత కళాశాల, హైదరాబాద్ వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, భో... శంభో, అయిగిరినందిని, శివాష్టకం, శివతాండవం, లింగాష్టకం, నటరాజ, ఓం, నమశివాయ తదితర గీతాలకు అపర?, వంశి, వెన్నెల, సాత్విక, దన్విక, సహస్ర, అపూర్వ, శ్రీవిఘ్న, సుమ, మహి, శైలజ, సుజాత, మోక్షిత, లిఖిత, నక్షత్ర, చందన, అమూల్య, భవాని తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు.రెండవ కార్యక్రమములో భాగంగా ఎం. లక్ష్మి నీరజా మరియు వారి బ ృందం, ఎన్.టి.ఆర్. జిల్లా వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.






### దావోస్ బయలుదేరిన సిఎం చంద్రబాబుకు విషెస్ చెప్పిన సీఎస్, అధికారులు

### గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి పయనమైన సీఎం చంద్రబాబు బృందం రాత్రి 1.30 గంటలకు ఢిల్లీ నుంచి జ్యూరిచ్ కు ప్రయాణం

## సిఎం సర్..ఆల్ ది బెస్ట్!

**అమరావతి చీఫ్ బ్యూరో జనవరి 19 పల్లె వెలుగు** రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటనకు బయలుదేరారు. సిఎం తన నివాసం నుంచి గన్నవరం ఎయిర్ పోర్టుకు వెళ్లారు. అక్కడి నుంచి దావోస్ వెళ్లే అధికారుల బ ృందంతో కలిసి ఢిల్లీ చేరుకుంటారు. ఢిల్లీ నుంచి అర్థరాత్రి 1.30 గంటకు జ్యూరిచ్ కు వెళ్లనున్నారు. రేపు ఉదయం జ్యూరిచ్ లో పలు సమావేశాల్లో సిఎం పాల్గొననున్నారు. జ్యూరిచ్ లో పలువురు పారిశ్రామిక వేత్తలతో భేటీ అవుతారు. తరువాత హయత్ హెూటల్ లో తెలుగు పారిశ్రామిక వేత్తలతో జరిగే మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం రోడ్డు మార్గంలో జ్యూరిచ్ నుంచి దావోస్ లో జరిగే %ఔజుఖీ% (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు బ్రాండ్ ఎపి ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు వెళుతున్న ముఖ్యమంత్రికి అధికారులు విషెస్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, సిఎంవో అధికారులు సిఎం సర్....ఆల్ ది బెస్ట్ అంటూ విషెస్ చెప్పారు. దావోస్ పర్యటన ఫలవంతం అవ్వాలని, రాష్ట్రానికి పెట్టుబడులు రావాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వారికి ధన్యవాదాలు తెలిపారు.



# రేపే డోనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం..




**అమెరికా: జనవరి 20 పల్లె వెలుగు** , వాషింగ్టన్ డీసీలో జరగనున్న అమెరికా 47వ అధ్యక్షుడి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సన్నాహాలు దాదాపు పూర్తయ్యాయి. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీని కోసం అనేక అధికారిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ట్రంప్ వేడుకలో పాల్గొనడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న నాయకులతో పాటు అమెరికాకు కూడా నాయకులు వస్తున్నారు. ది గార్డియన్ నివేదిక ప్రకారం వాషింగ్టన్ హెూటళ్లలో దాదాపు 70 శాతం బుక్ అయ్యాయి. భారతదేశం తరపున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈ కార్యక్రమానికి హాజరవుతారు. ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే కార్యక్రమాల షెడ్యూల్ ఎలా ఉందో ఇక్కడ చూద్దాం.

**ఉదయం కార్యక్రమాలు**

గేట్లు ఉదయం 8:00 గంటలకు తెరుచుకుంటాయి

ఉదయం 9:00 గంటలకు – టిక్కెట్టు ఉన్న అతిథుల రాక

ప్రారంభోత్సవ వేడుక కోసం ప్రముఖులు, ప్రత్యేక హ్వానితులు సహా టిక్కెట్లు పొందిన అతిథులు %ఖూ% కాపిటల్ భవనానికి చేరుకోవడం ప్రారంభిస్తారు

ఉదయం 10:00 గంటలకు – సంగీత ప్రీ ప్రోగ్రామ్

ప్రధాన కార్యక్రమానికి వేదికను సిద్ధం చేస్తూ %ఖూ% కాపిటల్ పశ్చిమ ఫ్రంట్‌లో వరుస సంగీత కార్యక్రమాలు జరుగుతాయి

ఉదయం 11:30 – ప్రముఖుల రాక

కాంగ్రెస్ సభ్యులు, సుప్రీంకోర్టు సభ్యులు, మాజీ అధ్యక్షులు సహా విశిష్ట అతిథులు %ఖూ% కాపిటల్‌కు చేరుకుంటారు

ఉదయం 11:45 – ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు రాకఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు అధికారిక వేడుకకు సిద్ధం కావడానికి కాపిటల్‌కు చేరుకుంటారుమధ్యాహ్నం 12:00 గంటలకు – ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వ్యక్తి ప్రమాణ స్వీకారం చేస్తారుఎన్నికైన ఉపాధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేసి, అధికారికంగా తన పదవీకాలాన్ని ప్రారంభిస్తారు

మధ్యాహ్నం 12:05 – ఎన్నికైన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం ఆ తరువాత ఎన్నికైన అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేసి యునైటెడ్ స్టేట్స్ 47వ అధ్యక్షుడవుతారు

**మధ్యాహ్నం 12:10 – ప్రారంభోపన్యాసం**

కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షుడు ప్రారంభోపన్యాసం చేస్తారు. దేశం పట్ల తన దార్శనికతను, తన రాబోయే పరిపాలన ప్రాధాన్యతలను వివరిస్తారు.

**వేడుక అనంతర కార్యక్రమాలు**

**మధ్యాహ్నం 1:00 సమీక్ష** ప్రమాణ స్వీకార కార్యక్రమం తర్వాత, రాష్ట్రపతి సాంప్రదాయ పాస్–ఇన్–రివ్యూ కార్యక్రమంలో దళాల కవాతుకు హాజరవుతారు

**మధ్యాహ్నం 2:00 – ప్రారంభ కవాతు**

ప్రారంభ కవాతు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుంది, కొత్త పరిపాలన వేడుకల్లో మార్చింగ్ బ్యాండ్‌లు, ఫ్లోట్‌లు, వివిధ ప్రదర్శనలు ఉంటాయి.

**సాయంత్రం 5:00 ప్రారంభ కవాతు ముగుస్తుంది**

**రాత్రి కార్యక్రమాలు**

సాయంత్రం 6:00 వైట్ హౌస్ చేరుకోవడం.

కవాతు తర్వాత, అధ్యక్షుడు, ప్రథమ మహిళ వైట్ హౌస్‌కు తిరిగి వస్తారు. అక్కడ వారు కొత్త పరిపాలన అధికారిక ప్రారంభానికి గుర్తుగా ఒక చిన్న కార్యక్రమానికి హాజరవుతారు.

**దళాల సమీక్ష**

వైట్ హౌస్ చేరుకున్న తర్వాత, అధ్యక్షుడు సాంప్రదాయ స్వాగత కార్యక్రమంలో భాగంగా మోహరించిన దళాలను సమీక్షిస్తారు.

**ఉద్యోగులతో సమావేశం**

కొత్త పరిపాలన, ప్రాధాన్యతలను చర్చించడానికి అధ్యక్షుడు సీనియర్ సిబ్బందితో సమావేశమవుతారు.

**ప్రైవేట్ విందు**

ఆ రోజు కార్యక్రమాలను జరుపుకోవడానికి అధ్యక్షుడు, ప్రథమ మహిళ కుటుంబం, స్నేహితులు సలహాదారులతో కలిసి విందును నిర్వహిస్తారు.


**ఓవల్ కార్యాలయం నుంచి..**

అధ్యక్షుడు ఓవల్ కార్యాలయం నుంచి టెలివిజన్ ప్రసంగం కూడా చేయవచ్చు. తన మొదటి పదవీకాలంలో ఒక దార్శనికతను వివరిస్తారు. కొత్త పరిపాలన కోసం ప్రాధాన్యతలతో అమెరికన్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

## పెద్ద కందుకూరులో పారువేట పల్లకి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 19** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అహెూబిలం లక్ష్మీ నరసింహ స్వామి పారువేట ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో అహెూబిలం లక్ష్మీ నరసింహ స్వామి తిరుణాల ప్రారంభమైంది శనివారం స్వామివారి పల్లకి గ్రామంలో చేరుకోగానే గ్రామ ప్రజలు భక్తులు అధికారులు తదితరులు స్వామి వారి పారువేట పల్లకి ఘనంగా స్వాగతం పలికారు. శని ఆదివారం పెద్ద కందుకూరులో ఎక్కడ చూసినా తిరుణాల వాతావరణంతో బంధువుల సందడిలతో కనపడింది గ్రామంలో స్వామివారి తెలుపు ఉన్న ప్రాంతాల్లో ఆరోజు స్వామివారిని భక్తి శ్రద్దలతో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు స్వామివారికి కాయ కర్పూరం సమర్పించారు. గ్రామంలోని టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని పారువేటపల్లిలో కొలువై ఉన్న స్వామి వారిని దర్శించుకున్నారు వారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై హరిప్రసాద్ పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.

### ఎన్డీఆర్ఎఫ్ ఆవిరావీ వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

### ఎన్ఐడీమ్ భవనం, 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణ ప్రారంభోత్సంలో పాల్గొన్న మంత్రి కార్యక్రమం అనంతరం గన్నవరం ఎయిర్ పోర్టులో దగ్గరుండి కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు వీడ్కోలు

**విజయవాడః చీఫ్ బ్యూరో జనవరి 19 పల్లె వెలుగు** క ృషా? జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులో నిర్వహించిన జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(%చీణ=ఖీ%) 20వ వ్యవస్థాపక దినోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తో పాటు రాష్ట్ర మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా నూతన ఎన్ఐడీఎం భవనంతో పాటు 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణాన్ని హెూంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులతో కలిసి నారా లోకేష్ పరిశీలించారు. సంస్థకు సంబంధించిన విషయాలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. అనంతరం ఎన్ఐడీఎం భవనంతో పాటు 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణ ప్రారంభోత్సవంలో ఇతర నేతలతో కలిసి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో మొక్కనాటారు. విపత్తుల సమయంలో ఎలా ఎదుర్కోవాలో విన్యాసాల రూపంలో ఎన్డీఆర్ఎఫ్ ప్రదర్శనను వీక్షించారు. అనంతరం తిరుపతి రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇతర నేతలతో కలిసి మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గన్నవరం ఎయిర్ పోర్ట్ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు దగ్గరుండి మంత్రి నారా లోకేష్ వీడ్కోలు పలికారు.

# కుంభమేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక: ప్రధాని మోదీ

**మన్కి బాత్ 118వ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.**

ఇంటర్నెట్ డెస్క్: పల్లె వెలుగు ప్రయాగ్లో జరుగుతున్న మహాకుంభ మేళా (%మీుష్ఠు ఖబఎష్ట్ర%) భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ (%ూవీ వీశీఎఱ%) పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటి పైకి తీసుకువచ్చిందన్నారు. ప్రపంచ దేశాల ప్రజలు ప్రయాగ్ రాజ్కు వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు. కుంభమేళాకు పెద్ద సంఖ్యలో వస్తున్న యువతను అభినందించారు. దేశంలోని యువత తమ ఆచార సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడతాయన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గర్వకారణమని చెప్పారు. మనసులో మాట పేరుతో ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన్కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. అయితే.. ఈ నెలలో చివరి ఆదివారం అయిన జనవరి 26న గణతంత్ర దినోత్సవ (%=వజూబఎశ్రీఱషఎ ఋఎ%) వేడుకలు ఉండడం వల్ల నేడు (మూడో ఆదివారం) మన్కి బాత్ 118వ ఎపిసోడ్ ప్రసారం చేశారు. "ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైనది. ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుంది. మన పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్లోని గొప్ప వ్యక్తులందరికీ తలవంచి నమస్కరిస్తున్నాను" అని అన్నారు.

**ఎన్నికల ప్రక్రియను ఈసీ పటిష్ఠం చేస్తోంది..**

ఎన్నికల సంఘం (%జుజ%) ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి, పటిష్ఠం చేస్తోందని ప్రధాని కొనియాడారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ.. నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందన్నారు.

యువత అంకుర సంస్థల వైపు ఆకర్షితులవుతున్నారని ప్రధాని పేర్కొన్నారు. దీంతో స్టార్టప్ ఇండియా



రూపుదిద్దుకుంటోందని.. సమాజంలో పరిస్థితులు మారిపోతున్నాయని అన్నారు. దేశం డిజిటల్ యుగంలోకి ప్రవేశిస్తోందని.. దేశాభివ ృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని వెల్లడించారు. నేటి యువత తమ అభివ ృద్ధి గురించి మాత్రమే కాకుండా సమాజ అభివ ృద్ధికి కూడా క ృషి చేస్తోందని వెల్లడించారు. దీపక్ నబం అనే వ్యక్తి తాను స్థాపించిన అంకుర సంస్థ ద్వారా నిరాశ్రయులకు సహాయం చేస్తున్నాడని ప్రశంసించారు.

# ఖోఖో పురుషుల తొలి ప్రపంచకప్ భారత్

**ఖోఖో మహిళల ప్రపంచకప్ను సొంతం చేసుకున్న భారత్.. అదే జోరు కొనసాగించి.. పురుషుల ప్రపంచ కప్పు కూడా కైవసం చేసుకుంది.**

దిల్లీ: ఖోఖో మహిళల ప్రపంచకప్ను సొంతం చేసుకున్న భారత్.. అదే జోరు కొనసాగించి.. పురుషుల ప్రపంచ కప్పు కూడా కైవసం చేసుకుంది. ఢిల్లీ వేదికగా నేపాల్తో జరిగిన ఫైనల్ పోరులో పురుషుల జట్టు విజయఢంకా మోగించింది. 54-36 తేడాతో ఆ జట్టును చిత్తు చేసింది. తొలి రౌండ్లో 26 -18 అధిక్యంతో నిలిచిన భారత్ అదే జోరును చివరి వరకు కొనసాగించింది.

మూడో రౌండ్ ముగిసే సమయానికి 56-18 లీడ్లోకి వెళ్లింది. అయితే, నాలుగో రౌండ్లో అటాకింగ్కు దిగిన నేపాల్ 37 పాయింట్లు సాధించాల్సి ఉండగా.. కేవలం మరో 18 పాయింట్లు మాత్రమే రాబట్టగలిగి 36 వద్ద చేతులెత్తేసింది. దీంతో భారత్ కప్పు సొంతం చేసుకుంది. అయితే, ఇక్కడ మహిళల, పురుషుల ప్రత్యర్థి జట్లు నేపాల్వే కావడం గమనార్హం. మరోవైపు తొలిసారిగా నిర్వహించిన ఖోఖో ప్రపంచకప్లో భారత అమ్మాయిల జట్టు ఛాంపియన్గా నిలిచిన సంగతి తెలిసిందే. ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో భారత్ 78-40తో నేపాలు చిత్తు చేసింది.



# డీఎంకేలో చేరిన సినీ నటుడు సత్యరాజ్ కుమార్తె



**సినీనటుడు సత్యరాజ్ కుమార్తె దివ్య సత్యరాజ్ రాజకీయ అరంగేట్రం చేశారు. తమిళనాడు సీఎం స్టాలిన్ సమక్షంలో ఆమె డీఎంకేలో చేరారు.**

చెన్నై::పల్లె వెలుగు సినీనటుడు సత్యరాజ్ కుమార్తె దివ్య సత్యరాజ్ (%ణఱఙఎ్ఖ ూఖ్ఫ్తృఋతీఱఎ%) డీఎంకే(%ణవీఖ%) లో చేరారు. తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్ (%వీఖ ూ్ఋశ్రీఱఅ%) సమక్షంలో ఆదివారం ఆమె డీఎంకే తీర్థం పుచ్చుకున్నారు. పోషకాహార నిపుణురాలైన దివ్య సత్యరాజ్ డీఎంకేలో చేరిన విషయాన్ని ఆ పార్టీ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఈ కార్యక్రమంలో డీఎంకే ఎంపీ టీఆర్ బాలు, పార్టీ నేతల కేఎన్ నెహ్రూ, పీకే శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు. 2019 లోక్సభ ఎన్నికల సమయంలో ఆమె స్టాలిన్ను కలిసిన సమయంలో డీఎంకేలో చేరుతున్నట్లు పెద్ద ఎత్తున ఊహాగానాలు వచ్చాయి. అయితే, అది మర్యాదపూర్వక భేటీయేనని, ఇరు కుటుంబాల మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు అప్పట్లో ఆమె వివరణ ఇచ్చారు.

తాజాగా డీఎంకేలో చేరిన సందర్భంగా దివ్య మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయాలనేది తన కల అన్నారు. చిన్ననాటి నుంచే డీఎంకే విధానాలను ఇష్టపడినట్లు చెప్పారు. ఆ పార్టీలో చేరడానికి అనేక కారణాలున్నాయన్న ఆమె.. తానొక పోషకాహార నిపుణురాలినని, డీఎంకే ఆరోగ్యానికి ప్రాధాన్యమిచ్చే పార్టీ అన్నారు. అందుకే రాష్ట్రంలో అల్పాహార కార్యక్రమాన్ని సైతం ప్రారంభించిందని తెలిపారు. మహిళలను, అన్ని మతాలను గౌరవించే పార్టీ డీఎంకే అని పేర్కొన్నారు.

# మన కాలపు హరిశ్చంద్రుడు





1987 ఫిబ్రవరి మాసం. పొద్దు గూకే వేళ అప్పుడే చలి ముసురుకుంటా వుంది. తెనాలి సత్యనారాయణ టాకీస్ రోడ్లో వుండే బాబు రికార్డింగ్ షాపు వచ్చిపోయే కస్టమర్లతో సందడిగా వుంది. పూటుగా మందు తాగిన ఇద్దరు ఆగంతకులు రికార్డింగ్ షాపు యజమాని ఉమామహేశ్వరరావు గారి ఎదురుగా నిల్చున్నారు. వారిలో సన్నగా బక్క పల్చగా వున్న వ్యక్తి 'ఏమండీ, మీ దగ్గర ఏమేమి క్యాసెట్లు దొరుకుతాయి?' అని అడిగాడు. వాళ్ల వాలకం చూసిన యజమాని 'అసలు నీకేం కావాలో ముందు చెప్పవయ్యా?' అన్నారు నిరాసక్తంగా. 'హరిశ్చంద్ర పద్యాలు డి.వి., బండారువి కాక, ఇంకెవరివైనా దొరుకుతాయా?' అడిగాడా వ్యక్తి. తలవంచుకొని ఏదో పని చేసుకుంటున్న ఉమా గారు, 'ఆ వున్నాయయ్యా! కెవి రెడ్డి, అరిగెల జేమ్సు, ఈ నడుమ కొత్తగా పాడుతున్న బండారు గారి కుమారుడు రవి కుమార్వి ఇవ్వమంటారా,' అన్నాడు కొంచెం ఆసక్తిగా. మళ్ళీ తనే 'ఈమధ్య చక్కగా పాడుతున్నాడని పేరొొచ్చిన చీమకుర్తి నాగేశ్వరరావు క్యాసెట్ చేయాల నుకున్నాము. ఆయన మాకు దొరకలేదయ్యా' అన్నారు కించిత్ బాధ పడుతూ. ఆయన మాటలు వింటున్న ఆగంతకుడు కిలకిలా నవ్వుతూ, 'సార్! నేనేనండీ ఆ చీమకుర్తిని' అన్నాడు. ఆ షాపు యజమాని సంతోషానికి అవధులు లేకపోయాయి. తెనాలి లోనే వుంటూన్న హార్మోనిస్ట్ అంకయ్య గారిని అప్పటి కప్పుడే పిలిపించి, హరిశ్చంద్ర పాత్ర వారణాసి, కాటిసీను పద్యాలు ఏకపాత్రగా, ఏకధాటిగా చీమకుర్తి చేత పాడించి రికార్డు చేశారు ఉమామహేశ్వరరావు గారు. ఆ రోజు అర్ధరాత్రి వరకూ వారణాసి, కాటి సీను లోని జాషువా పద్యాలు కొత్త రాగాలతో అదుతేంగా పాడాడు చీమకుర్తి. 'ఇదంతా నిన్న మొన్ననే జరిగినట్లుందండీ. మళ్లీ పుడతాడా అటువంటి మహా నట గాయక చక్రవర్తి!' కళ్ళు చెమర్చుతుండగా ఈ అపురూప జ్ఞాపకాన్ని నెమరు వేసుకున్నారు బాబు రికార్డింగ్ యజమాని ఉమామహేశ్వరరావు గారు. చీమకుర్తి తన జీవితంలో మొదటి సారి ఇచ్చిన రికార్డింగ్ అది. తన స్వంత బాణీలో పద్యాలు పాడి 'ఎవరీ చీమకుర్తి' అని అందరూ ఉలికిపడే విధంగా తెలుగు పద్య నాటక ప్రపంచాన్ని సంభ్రమానికి గురి చేసిన వాడు. ఇప్పుడా క్యాసెట్ని ఎవరెవరో యూట్యూబ్లో అప్లోడ్ చేస్తున్నారు. మిలియన్స్ వ్యూస్గా వైరలయ్యి డబ్బులు సంపాయించి పెడుతోంది వాళ్ళకు. కానీ అంత ప్రయాసపడి ఆ క్యాసెట్ను రికార్డింగ్ చేసినవారికి గానీ, తన మధుర గాత్రంతో శ్రోతలను ఉర్రూతలూగించిన చీమకుర్తి సంబంధీకులకు గానీ ఏ ప్రయోజనం లేకపోయింది. 'వెంట వచ్చునది అదే యశస్సు, సత్యము' అని ఆయనే పాడినట్లు, కీర్తి మాత్రమే మిగిలుంది.

అది 2002వ సంవత్సరం. ఏప్రిల్ నెల ఎండలు మండిపోతున్నాయి. కడప పాత బస్టాండ్లో పోస్టర్లు వేశారు%--% పెద్ద చెప్పలిలో ఎల్లమ్మ తిరునాళ్ల సందర్భంగా హరిశ్చంద్ర నాటకం వేస్తున్నారని, 'వారణాసి' హరిశ్చంద్రుడుగా చీమకుర్తి నాగేశ్వరరావు వస్తున్నాడని. ఆ కరువు సీమలో చుట్టుపక్కల వందల గ్రామాల నుంచీ వేలమంది ప్రజలు చెప్పలి ఎల్లమ్మ తల్లి తిరునాళ్లకు హాజరవుతారు. ఎంతో భక్తితో ఎల్లమ్మ తల్లిని సేవించుకుని, ఆ రాత్రి ప్రదర్శించే నాటకాన్ని చూసి, తెల్లవారి గ్రామాలకు తరలిపోతారు. ఆరోజు 'సత్యహరిశ్చంద్ర నాటకం'లో ఆంధ్ర దేశంలో పేరు గాంచిన ఉద్దండులైన నటీనటులు%--% గుమ్మడి విమల కుమారి, బద్వేలు శ్రీహరిరావు, విజయరాజు, వై. గోపాలరావు, రామచంద్ర నాయుడు మొదలైన ఎందరో పెద్దలు ఉన్నారు. నేను కడపలో నా పనులు ముగించుకుని రాత్రి సమయానికి చెప్పలమ్మ తిరునాళ్లు జరిగే చోటుకు చేరుకున్నాను. అక్కడ మేకప్ రూంలో చూస్తే చీమకుర్తి కనిపించలేదు. విచారిస్తే, 'ఎక్కడో తాగి పడిపోయి వుంటాడు, చూడు పో' అని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు అక్కడున్న వాళ్ళు. అప్పటికి నాటకం మొదలై 'వేట సీను' హరిశ్చంద్రుడుగా గుమ్మడి విమల కుమారి అదుతేంగా పాడి దిగినారు. 'అడవి సీను' హరిశ్చంద్ర పాత్రధారి బద్వేలు శ్రీహరి రావు వేదిక ఎక్కినారు. కానీ 'వారణాసి' హరిశ్చంద్రుడి జాడే లేదు. తరువాత వారణాసి సీను కాబట్టి ఇప్పుడాయన మేకప్పు వేసుకుంటూ వుండాలి. సరే ఎక్కడైనా పడుకుండిపోయాడే మోనని, ఆయన్ని వెతుకుతూ వేదిక చుట్టూ తిరు గుతూ వున్నా. అక్కడ ఒక చోట 'అబ్బ చీమలు! దానికి తోడు ఉబ్బగా ఉంది. అట్లా విసురు వెంకమ్మా!' అంటున్న గొంతు వినపడింది. అక్కడ, పుట్ట పక్కనే నేలపై తువ్వాలు పరుచు కుని, చీమకుర్తి పడుకుని వున్నాడు. 'అన్నా! ఇక్కడున్నావా? అడవి సీను అయిపోవచ్చింది!' అన్నాను. 'అయ్యా వచ్చావా? ఆ కాంట్రాక్టర్ రెడ్డి కనపడలేదా? కనీసం అన్నం కూడా పెట్టించలేదయ్యా!' అన్నాడు ఎంతో బాధగా. ఆయనని వెంటపెట్టుకొని పోయి అన్నదానం దగ్గర భోజనం పెట్టించి, మేకప్ రూమ్ దగ్గరకి వచ్చాము. అడవి సీను అయి పోయింది. హడావిడిగా మేకప్ ముగించుకుని వేదిక ఎక్కినాడు చీమకుర్తి. ప్రక్కన చంద్రమతీ లోహితాస్య నక్షత్రక సమేతంగా వారణాసి ఘట్టంలోకి ప్రవేశించినాడు. 'దేవీ కష్టము లెట్లుండిననూ, పుణ్యక్షేత్రమైన వారణాసిని దర్శించితిమి చూడూ, ఈ వారణాసీ,' అని డైలాగు చెప్పి, 'భక్తయోగపదన్యాసి వారణాసి' అని పాడగానే జనం వన్స్మోర్ వన్స్మోర్లు కొడుతూ చప్పట్లా కేకలతో ఆ ప్రాంతం హెూరెత్తిపోయింది! తిరిగి అదే పద్యాన్ని భాగేశ్వరీ రాగంలో సమ్మోహనంగా పాడాడు చీమకుర్తి. పద్యాల ప్రభంజనం మొదలయ్యింది! 'అంతటి రాజచంద్రునకు ఆత్మజవై %--% కకుబంత కాంత విశ్రాంత యశోవిశాలుని త్రిశంకు న ృపాలుని యిల్లు జొచ్చి' అని చీమకుర్తి ముఖారి రాగం హెచ్చు స్థాయిల్లో పాడుతుంటే వింటున్న జనం ఏడుస్తున్నారు. ఆ ప్రాంతమంతా నిశ్శబ్దమైపోయింది. తనని బానిసగా విక్రయించినప్పుడు చంద్రమతి పతీ వియోగ దుఃఖంతో హరిశ్చంద్రుని పాదాలపై పడి మొరపెట్టుకునేవేళ, రారాజు బిడ్డయైన దేవికి ఇంతటి కష్టం తెచ్చిపెట్టినందుకు ఒకింత చింతిస్తూ, 'ఛీ ఛీ కఠినాత్మా హరిశ్చంద్రా! నీవు నిక్కముగా కిరాతులకు జన్మించవలసిన వాడవు గదా!' అని డైలాగు చెప్పి పద్యం చదివేవేళ, 'పట్టపుందేవినమ్మితే బానిస గనూ' అంటూ కళ్ళ వెంబడి పెల్లుబికిన కన్నీటి బిందువులామె శిరస్సుపై జారిపడటం ప్రేక్షక హ ృదయాలను కలచివేసిన ద ృశ్యం. కమలాపురం ప్రాంతానికి చీమకుర్తిని తొలిసారి బుక్ చేసినారు. ఎట్లా పాడి రక్తి కట్టిస్తాడో మరి ఈ నాటకాన్ని అనుకున్నాను. కానీ ఆ రోజు చీమకుర్తి ఒక్క చుక్క కూడా మందు ముట్టలేదంటే ఎవరూ నమ్మలేని నిజం. కొత్త ప్రాంత మని భయమో బిడియమో తెలియదు గానీ ఆ నాటకంలో చిరస్మరణీయంగా పాడినాడు. ఈలలతో కేకలతో ఆ పేదజనం డబ్బుల దండలతో చీమకుర్తిని ముంచేశారు. వేదిక ఎక్కక ముందు ఆయన అనామకుడే. పాడి దిగిన తర్వాత ఆయన చుట్టూ వున్న జన సమూహాన్ని దాటుకుని ఆయన్ని చేరుకో వడానికి చాలా సమయం పట్టింది. పగలంతా పని చేసి అలసిపోయిన శ్రమ జీవులకు తన గాన మాధుర్యంతో 30 ఏళ్ళ పాటు సేద తీర్చిన మహాకళాకారుడు చీమకుర్తి. ఆంధ్ర రాష్ట్రమే గాక ఇతర రాష్ట్రాలలో దాదాపు 3000 ప్రదర్శనలు ఇచ్చి రంగస్థలాన హరిశ్చంద్ర పాత్రకు జీవం పోసి తెలుగు గుండెలపై చెరగని ముద్ర వేసిన కళాకారుడు. తన ముందు తరం 'హరిశ్చంద్ర' పాత్రధారులైన బండారు రామారావు, డి.వి. సుబ్బారావు గార్లను అనుకరిస్తూనే అరుదైన స్వంత బాణీని ఏర్పరచుకున్నాడు. ఆ నడుమ కీ.శే. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తన 'పాడుతా తీయగా' ప్రోగ్రామ్లో ఔత్సాహిక గాయకుల చేత చీమకుర్తి పద్యాలు పాడించి 'ఇటువంటి సంగీతకారుణి? నా జీవితంలో వినలేదు కనలేదు' అని వేనోళ్ళ పొగిడారు. ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్న చీమకుర్తి గురించి ప్రస్తావిస్తూ, 'కళ తప్ప ఇంకేమీ తెలియని వాడు. భారతరత్నకు అర్హుడు' అని ప్రశంసించినారు. తెలుగు నాట రోజుకో పద్యమైనా వినకుంటే పూట గడవని మాస్ ఫాన్స్ వున్నారు చీమకుర్తికి. 2006లో చీమకుర్తి చివరి నాటకం నెల్లూరు టౌన్ హాల్లో జరిగింది. బొత్తిగా చిక్కిపోయినాడు. ఎముకల గూడుకు వేషం వేసినట్లుగా వుంది ఆయన రూపం. 'భక్తయోగ పదన్యాసి' పద్యమే పాడలేకున్నాడు. వేదిక ముందు అశేష జనవాహిని టిక్కెట్టు కొని మరీ వచ్చి వున్నారు. ఆ పద్యం కాకపోతే ఇంకో పద్యమైనా పాడతాడు అనుకుంటూ పడిగాపులు పడ్డారే గానీ, చీమకుర్తిని పల్లెత్తు మాట అనలేకపోయారు. 'అయ్యా! నా ఆరోగ్యం బాగులేదు. డి.వి., బండారు%--% మేమంతా తాగి తాగి ఇట్టయినాము. మాలాగా ఎవరూ కాకూడదు' అంటూ మధ్య మధ్యలో జనానికి హితవు చెపుతున్నాడు. గాత్రం సహకరించక మధ్యలోనే స్టేజీ దిగిపోయాడు. దిగేముందు కన్నీటి పర్యంతమవుతూ చేతులు జోడించి నమస్కరిస్తూనే వున్నాడు. ఇది జరిగిన కొద్ది రోజులకే దేహయాత్ర చాలించాడు. ఈమధ్య ఒకసారి చీమకుర్తికి పోయి రావాలనుకున్నాను. నాగేశ్వరరావు సగభాగం వెంకమ్మ గారు అక్కడే వున్నారు. అప్పుడే ఆయన వెళ్ళిపోయి 18ఏళ్లయ్యింది. ఆమె ఎలా ఉందో, ఆ కుటుంబం ఎలా వుందో చూసి రావాలనిపించింది. చీమకుర్తికి చేరుకునేసరికి మధ్యాహ్నం అయ్యింది. ఎన్నోసార్లు అగ్రహారం వచ్చినాను గానీ, ఇప్పుడు ఇల్లు కనుక్కోలేకపోయినాను. ఆ వీధి మొత్తం మారిపోయింది. ఎవరో ఇల్లు చూపించారు. కనీసం విద్యుత్ సరఫరా లేని ఆ చీకటి ఇంట్లోకి అడుగుపెట్టగానే కుక్కి మంచంలో లేవలేని స్థితిలో వున్న వెంకమ్మ నన్ను చూసి లేవబోయారు. ఆ స్థితిలో ఆమెను చూడగానే నా కళ్ళ వెంట కన్నీళ్లు కారాయి. ఒక్కగానొక్క కుమారుడు కూలిపని చేస్తూ వండి పెడుతున్నాడు. వెంకమ్మ గారు కాలు చెయ్యి ఆడి, తిరిగే రోజుల్లో పూట గడవక కూలి పనులకు వెళ్లేవారట. చీమకుర్తి నడిబొడ్డున అభిమానులు నాగేశ్వరరావు గారి విగ్రహం నిలిపిన చోట గంపలో జామకాయలు, వేరుశెనక్కాయలు పెట్టి అమ్ముకునే వారట. ఇప్పుడు అదీ లేదు. 'హ ృదయమున దుఃఖమింతేనియున్ పదిల పడదూ %--% మరతునన్నా సతీసుతుల్ మరుపురారు' అని పరితపిస్తూ కాటిసీన్లో భార్యాబిడ్డల్ని తలచుకొని దుఃఖించిన చీమకుర్తి నేడు వారి దీనస్థితిని చూడలేక ముదురు తమస్సులో మునిగిపోయినాడు. చీమకుర్తి కొండల్లో గుంకినాడు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com